నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం 13 జనవరి 2023



ప్రభుత్వ నిధులతో పాఠశాలల అభివృద్ధి



నవతెలంగాణ-జగదేవపూర్

సీఎం కేసీఆర్ ప్రభుత్వ నిధులతో పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని, కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన అందించడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని జెడ్పీటీసీ వంటేరు సుధాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి సందర్శించారు. జెడ్పీహెచ్ఎస్‌కు రూ.8 లక్షలు, ప్రాథమిక పాఠశాలకు రూ.2 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మమత అంజిరెడ్డి. ఉప సర్పంచ్ సిద్దులు, మాజీ సర్పంచ్ మహేందర్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరాంరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్ వర్మ, ఏఈఓ దేవయ్య, పాఠశాల చైర్మన్ కిష్టయ్య, గ్రామస్తులు ప్రవీణ్, రాజు, భాను, నర్సింలు. తదితరులు పాల్గొన్నారు.

తల్లీ తండ్రి లేని వికలాంగుడికి చేయూత



నవతెలంగాణ-కొమురవెల్లి

తల్లీ తండ్రి లేని వికలాండికి పలువురు సామాజిక కార్యకర్తలు చేయూతనందించారు. మండలంలోని రసులాబాద్ గ్రామానికి చెందిన వికలాంగుడు నేరండ్ల హర్షవర్ధన్ తండ్రి గతంలోనే మరణించారు. తల్లి ఇటీవల మృతి చెందింది. గురువారం ఆ బాలుడికి మనోచేతన స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు చుక్క వెంకటేశ్వర్లు సంస్థ ద్వారా వీల్‌చైర్, రూ.ఒక లక్ష, ఆరోగ్యబీమా కార్డు, బాలుడు చదువుకోవడానికి టీచింగ్, లర్నింగ్ మెటీరియల్, అయన రూ.2 వేలు, మరో సామాజిక కార్యకర్త బుర్గోజు నాగరాజు రూ.3 వేల సహాయం చేశారు. భవిష్యత్తులో ఈ బాలునికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. బాలుడి అమమ్మ తాతయ్యలు మనోచేతన స్వచ్ఛంద సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రూప్ 2 పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ - సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉద్యోగ నైపుణ్య శిక్షణ కేంద్రం (బీసీ స్టడీ సర్కిల్) ఆధ్వర్యంలో గ్రూప్ -2 పరీక్షకు జిల్లాకు చెందిన అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర కులాలకు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కష్ణ దయాసాగర్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ కోసం ఈ నెల 12 నుంచి 20 వరకు %ంఎషెర్బసఎషెఅతీఎశ్రీవ.ఎష్ట్ర.స్త్రశీజ.ఱఅ% లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 23 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభిస్తామని అన్నారు. గతంలో స్టడీ సర్కిల్లో శిక్షణ తీసుకున్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవద్దని సూచించారు. సమాచారం కోసం 08457-224941, 9966673095లో సంప్రదించాలని కోరారు.

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య



నవతెలంగాణ -పెద్దశంకరంపేట

జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెద్ద శంకరంపేట శివారులోని టీటీడీ కళ్యాణ మండపం సమీపంలో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్ఓ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం... కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామానికి చెందిన జి.సుశీల(50) భర్తకు మతిస్థిమితం లేదు. పని చేసేవారు ఎవరూ లేక ఇబ్బందులు పడుతోంది. సుశీల రెండు రోజుల క్రితం పెద్దశంకరపేట మండలం సంగారెడ్డిపేట గ్రామానికి తన సోదరుల వద్దకు వెళ్లింది. తనకు కంటి సమస్య ఉందని, ఆసుపత్రికి వెళ్తానని ఇంట్లో చెప్పింది. ఎంతకూ ఆమె రాకపోవడంతో సోదరులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ నెల 11వ తేదీన ఫిర్యాదు చేశారు. టీటీడీ సమీపంలో మహిళ ఆత్మహత్యకు పాల్పడిందని స్థానికులు గురువారం ఉదయం పోలీసులకు సమాచారం అందించారు. పూర్తి వివరాలు సేకరించిన అనంతరం పోలీసులు ఆమె సోదరులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి సోదరుడు సాయిలు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైలు కిందపడి వివాహిత ఆత్మహత్య



నవతెలంగాణ-చేగుంట

చిన్నపాటి గొడవ విషయంలో మనస్థాపం చెందిన ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన చేగుంట మండల కేంద్రం వడియారం రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కామారెడ్డి ప్రాంతానికి చెందిన పెండ్యాల భాగ్య(30)కు చిన్నకోడూరు మండలం రామంచకు చెందిన రాజుతో పది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అప్పటి నుంచి వీరు చేగుంట మండల కేంద్రంలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మూడు సంవత్సరాల క్రితం భర్త రాజు భార్య భాగ్యను వదిలి వెళ్లిపోయాడు. తల్లి నరసమ్మతో కలిసి ఆమె చేగుంటలో కూలీ పనులు చేసుకుని జీవిస్తున్నారు. బుధవారం రాత్రి తల్లి నరసమ్మతో భాగ్య గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయింది. చేగుంట మండల కేంద్రంలోని వడియారం రైల్వే స్టేషన్ రైల్వే గేటు సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలికి అమృత(9), అర్చన(6) కూతుళ్లు, ఆకాష్(3) కుమారుడు ఉన్నారు. తండ్రి వదిలిపోవడం, తల్లి ఆత్మహత్య చేసుకోవడంతో చిన్నారులు అనాథలయ్యారు. వద్దురాలు, పిల్లలు విలపించడం అందర్నీ కలిచివేసింది. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



నవ తెలంగాణ-రాయపోల్

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... మండలం పరిధిలోని మంతూర్ గ్రామానికి చెందిన పట్నం మల్లయ్య(72) వ్యవసాయం చేసుకుంటూ జీవం సాగిస్తున్నారు. ఈయన చిన్న కుమారుడు మూడు సంవత్సరాల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతని పిల్లల పోషణ, వ్యవసాయం కోసం చేసిన అప్పులు ఎక్కువ అవ్వడంతో వాటిని తీర్చే మార్గం కనబడక భార్యాభర్తలు గొడవ పడ్డారు. తల్లిదండ్రులు గొడవ పడొద్దనిపెద్ద కుమారుడు నర్సింలు నచ్చజెప్పాడు. ఎవరూ లేని సమయంలో బుధవారం రాత్రి ఇంట్లో మల్లయ్య ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుమారుడు పట్నం నర్సింహులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు.

సబ్బుబిళ్లపై వివేకానంద చిత్రం



నవ తెలంగాణ-గజ్వేల్

వివేకానంద జయంతిని పురస్కరించుకుని గజ్వేల్ పట్టణానికి చెందిన రాష్ట్రస్థాయి అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు సంవత్సరం సబ్బుబిళ్లపై వివేకానందుడి చిత్రాన్ని చిత్రించి గురువారం నివాళు లర్పించారు. గత సంవత్సరం 20 వేల నానాలతో వివేకానంద చిత్రాన్ని చిత్రించారు.



సింగూరు జలాలు.. చివరి ఆయకట్టుకు అందేదెలా?

- అధ్వానంగా కాల్వలు, తూములు
- కుడి కాల్వ పనులు పెండింగ్
- సదాశివపేట, మునిపల్లికి అందని నీళ్లు
- 40 వేల ఎకరాలకు సాగునీరు
- రికార్డు స్థాయిలో జల విద్యుత్ ఉత్పత్తి

సింగూరు జలాలు చివరి ఆయకట్టుకు చేరేదెలా..! పొలాలకు నీరందించే కాల్వలు అధ్వానంగా ఉన్నాయి. మార్గమధ్యలో మోటార్లు నడుపుతున్నారు. జలాశయం నుంచి విడుదలయ్యే నీళ్ల చివరి పొలాలకు పారే పరిస్థితి లేదని రైతులు పేర్కొంటున్నారు. పంటలకు సాగునీరు, ప్రజల దాహార్తి తీర్చేందుకు తాగునీరు అందించడంతో పాటు జల విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్న సింగూరు ప్రాజెక్టుపై శ్రద్ధ తగ్గిందనే చర్చ ఉంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లాలో మంజీరానదిపై పుల్కల్ మండలంలో సింగూరు ప్రాజెక్టు నిర్మించారు. ఈ జలాశయం నుంచి హైదరాబాద్ నగరానికి నిరంతరం తాగునీరు అందిస్తున్నారు. ఈ జలాశయంలోకి మల్లన్నసాగర్ ప్రాజెక్టు నుంచి ఇన్‌ఫ్లో, నిజాంసాగర్ ప్రాజెక్టుకు అవుట్ ఫ్లో ఉంది. దీని ఎత్తు 33 మీటర్లు, పొడవు 7520 మీటర్లు కల్గి ఉన్న ఆనకట్ట నీటి నిల్వ సామర్థ్యం 30 టీఎంసీలు. ఇక్కడ 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. ఆనకట్ట కింద 40 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. మల్లన్నసాగర్ ప్రాజెక్టుతో సింగూరు ప్రాజెక్టుకు అనుసంధానించి నీటిని సరఫరా చేయడం ద్వారా ఈ జలాశయం కింద ఆయకట్టుకు ఖరీఫ్, యాసంగి సీజన్లలో పంటల సాగు కోసం నీటిని అందిస్తున్నారు.

40 వేల ఎకరాలకు నీటి విడుదల

సింగూరు ఆనకట్ట కింద స్థిరీకరించిన 40 వేల ఎకరాల ఆయకట్టుకు యాసంగి సీజన్ పంటల సాగుకు ఇటీవల నీటిని విడుదల చేశారు. కాల్వల మరమ్మతులు చేయకపోవడం వల్ల నీరు చివరి పొలాలకు సరిగ్గా వెళ్లడంలేదని రైతులు చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో భారీ వర్షాలు కురుస్తున్నందున జలాశయం నిండి ఆయకట్టుకు నీటి సమస్య తలెత్తలేదు. యాసంగి సీజన్‌లో మాత్రం నీటిని విడుదల చేస్తున్నా కాల్వల ఆధునీకరణ చేయకపోవడం వల్ల చివరి ఆయకట్టుకు నీరందట్లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ యాసంగి సీజన్‌కు ఇటీవలే నీటిని విడుదల చేయడంతో రైతులు వరి నాట్లు వేస్తున్నారు. వరిపైర్లు పెరిగే కొద్ది నీటి వినియోగం పెరుగుతుంది. మరోపక్క వేసవి తీవ్ర పెరిగితే నీటి వినియోగం పెరగడం, ఆవిరి రూపంలో వృథా కావడం వల్ల నీటి ఎద్దడి ఏర్పడొచ్చు. కాల్వలకు నీటిని వదిలిన అధికారులు చివరి భూములకు నీరు పోయే బాధ్యతను మాత్రం పట్టించుకోవడం లేదు. కాల్వలు శిథిలమయ్యాయి. తూములు దెబ్బతిన్నాయి. ప్రవాహానికి అడ్డుగా ముళ్లపొదలు ఏపుగా పెరిగాయి. అక్కడక్కడా మోటార్లు పెట్టి నీటిని వాడేస్తున్నారు. సింగూరు ఎడమ కాల్వ ద్వారా పుల్కల్, చౌటకూరు, అందోలు మండలాల పరిధిలోని భూములకు సాగునీరు ఇస్తున్నారు. చౌటకూరు, కోర్పోల్, శివ్వంపేట గ్రామల వద్ద కాల్వలు అధ్వానంగా ఉన్నాయి. అందోలు మండలంలోని చందంపేట వద్ద ప్రవాహం నెమ్మదిగా వెళ్తుంది. ఇక్కడి నుంచి దిగువన ఉన్న సాయిబాన్‌పేటకు సరిగ్గా నీరందడంలేదని రైతులు పేర్కొంటున్నారు. రెండొందల ఎకరాల వరకు నీటి ఇబ్బంది అవుతుంది. జోగిపేట మండలం మాసానిపల్లి నుంచి జోగిపేట కొత్త చెరువుకు నీటిని మళ్లించడంతో అందోలు మండలం డాకూరు శివారు పొలాలకు నీరందడంలేదు.

పూర్తవ్వని కుడి కాల్వ పనులు

సింగూరు పరిధిలో కుడి కాల్వ పనులు పూర్తవ్వలేదు. కుడి కాల్వ పనులు పూర్తయితే 2,700 ఎకరాలు అదనంగా ఆయకట్టు సాగులోకి వచ్చే అవకాశముంది. సదాశివపేట, మునిపల్లి మండలాల్లోని పలు గ్రామాల రైతుల పొలాలకు కూడా సాగునీరు అందించే అవకాశముంది. కాల్వ పనులు చేయడంలో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చేస్తున్నా అధికారులు చొరవ చూపట్లేదు. సాగునీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది. క్షేత్ర స్థాయిలో అదే ప్రాధాన్యత కలినిపించకపోవడంతో రైతులు నష్టపోతున్నారు.

రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి

ఈ ఏడాది అధిక వర్షాలు పడడం వల్ల సింగూరు జలాశయం నిండుకుండలా ఉంది. దీంతో జెన్‌కో అధికారులు ఏకదాటిగా టర్బయిన్లను రన్ చేసి అధిక విద్యుత్ ఉత్పత్తి చేశారు. సింగూరు జల విద్యుత్ కేంద్రం ఉత్పత్తిలో ఈ ఏడాది రికార్డు సృష్టించింది. ఏన్నో ఏళ్లుగా విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నా ఈసారి మాత్రమే ఊహించని రీతిలో చేయగలిగారు. 7.5 ఎంయూలు కలిగిన రెండు టర్బయిన్లతో విద్యుత్ ఉత్పత్తి చేశారు. భారీగా వరదలు వచ్చినప్పుడు దిగువన ఉన్న మంజీరా బ్యారేజీ, ఏడుపాయల వనదుర్గ ప్రాజెక్టు (ఘనపూర్ ఆయకట్టు), నిజాంసాగర్ ఆయకట్టుకు నీటి వాటాలు వదిలినప్పుడు అత్యధికంగా నీటిని వినియోగించి అధిక విద్యుత్ ఉత్పత్తి చేశారు. 2021-22లో 26 ఎంయూల విద్యుత్ ఉత్పత్తి అయ్యింది. సింగూరు జలాశయం నుంచి జల విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు జెన్‌కో అధికారులు, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో వ్యవహరించారు. రైతుల పొలాలకు సాగునీరు అందించే విషయంలోనూ అధికారులు సమన్వయంతో కాల్వల ఆధునీకరణ, పెండింగ్ కుడి కాల్వ పనుల్ని పూర్తి చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

క్షేత్ర స్థాయి పరిశీలిస్తున్నాం

కాల్వల ద్వారా నీటిని విడుదల చేస్తున్నాం. ఈ యాసంగి సీజన్‌కు ఎడమ కాల్వ పరిధిలో మాత్రమే నీళ్లిస్తున్నాం. కాల్వల్లో నీటి ప్రవాహం నెమ్మదించడానికి కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నాం. చెట్ల పొదలు, కాల్వల మరమ్మతులు, తూముల రిపేర్లుంటే వాటిని చేయిస్తాం.

- మధుసూదన్‌రెడ్డి, ఈఈ



స్వామి వివేకానందస్వామి అందరికీ ఆదర్శప్రాయుడు









నవతెలంగాణ-గజ్వేల్

స్వామి వివేకానంద అందరికీ ఆదర్శప్రాయుడని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్‌లో స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నెహ్రూ యువకేంద్రం, యువజన సంక్షేమ శాఖ సహకారం, యువజన సంఘాల ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మున్సిపల్ వైస్ చైర్మన్ జకి ఉద్దీన్, జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులుతో కలిసి ఆయన స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశిష్ట సేవలు అందిస్తున్న చెలిమి ఫౌండేషన్, మనం ఫౌండేషన్ సంఘసేవకురాలు సుల్తానా ఉమర్, యువ పరిశ్రామిక వేత్త పెండెం రాజు, కబడ్డీ కోచ్ కుంటానోళ్ల శివకుమార్, క్రీడాకారి దివ్యలను మెమోంటో, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రాంపనిధర్ రావు, శ్రీనివాస్, బాల చంద్రం, ప్రవీణ్, నరేష్, వినోద్, నాగరాజు, ప్రశాంత్, మనోహర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు. న్యాయవాదుల ఆధ్వర్యంలో వివేకానంద జయంతి ఉత్సవాలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు పార్థసారథి రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ కొండపాక : మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివేక నందుని జయంతిని పురస్కరించుకొని ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో యువజన ఉత్సవాలు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో రంగోలిలో, గాలి పటాలు, కోలాట సాంప్రదాయ నత్య ప్రదర్శన సాంస్కతిక కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా ఇంటర్ విద్యాధికారి సూర్యప్రకాష్, కళాశాల ప్రిన్సిపల్ ఇందిరా దేవి అధ్యాపక బందం పాల్గొన్నారు. అలాగే నమ్మకపల్లి ప్రాథమిక పాఠశాలలో వివేకానంద జయంతి నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశం ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్: అణుశక్తి కంటే యువశక్తి బలమైందని, దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం ఎంతో అవసరమని ఎంఈవో ఉదయ భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని అంగీకారం ప్రాథమికోన్నత పాఠశాలలో యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. హెచ్ఎం ఓంకార్ రాధాకృష్ణ, ఉపాధ్యాయులు రామకృష్ణ, హారిక, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి : మండల పరిధిలోని దాచారం గ్రామంలో ఎంపీటీసీ కొలిపాక రాజు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మహిళలు, యువతులకు గురువారం సంక్రాంతి ముందస్తు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులందజేశారు. బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ దీటి రాజు,ఓబీసీ మండలాధ్యక్షుడు బండిపెల్లి సత్యనారాయణ, గ్రామ బూత్ అధ్యక్షుడు అట్ల లక్ష్మణ్,దయ్యాల మహిపాల్, నాయకులు బండోజు వరప్రసాద్,బొడిగే శ్రీకాంత్,గాదగోని రాకేష్, వడ్లకొండ కిట్టు గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: నేటి యువతరానికి స్వామి వివేకానంద ఆదర్శప్రాయుడని ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంతకుముందు ఎంపీపీ వెలుగు కార్యక్రమానికి పాఠశాలలో గదులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి,వైద్య అధికారి రాధా కిషన్, కంటి వెలుగు డాక్టర్ భవాని, సర్పంచి కొండల్ రెడ్డి,ఎంపిటిసి లలితా రమేష్ పాల్గొన్నారు.

రౌడీలు, కేడీల కదలికలపై నిఘాపెట్టాలి



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

రౌడీలు, కేడీలు, సస్పెక్ట్‌ల కదలికలపై నిరంతరం నిఘా పెట్టాలని సీపీ ఎన్.శ్వేత పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె సిద్దిపేట, హుస్నాబాద్, డివిజన్ పోలీస్ అధికారులతో సీపీ ఆఫీస్‌లో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలను ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసులో పూర్తి పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసులలో 60 రోజుల్లో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. సైబర్ నేరాల నియంత్రణ కోసం గ్రామాలు, పట్టణాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్, ఏసీపీలు దేవారెడ్డి, ఫణీందర్, చంద్రశేఖర్, సీఐలు భిక్షపతి, రవికుమార్, భానుప్రకాష్, రామకృష్ణ, కుమార్, రఘుపతిరెడ్డి, కిరణ్, శ్రీనివాస్, ఐటీ సెల్ ఎస్ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే సుల్తానా ఉమర్ లక్ష్యం



నవతెలంగాణ-రాయపోల్

నిత్యం ప్రజాసేవే జీవిత లక్ష్యంగా ముందుకు సాగుతున్న సామాజిక ప్రజా సేవకురాలు, ఇండస్ట్రియాల్ అంగన్వాడీ టీచర్ మహమ్మద్ సుల్తానా ఉమర్‌కు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సేవా స్వచ్ఛంద సంస్థ గజ్వేల్‌వారు ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస్ శ్రీనివాస్ చేతుల మీదుగా సేవా పురస్కారంతో గురువారం ఘనంగా సత్కరించారు. సామాజిక కార్యకర్తలకు సేవా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు దేశబోయిన నర్సింలు ఆధ్వర్యంలో సేవా పురస్కారాలు అందజేయడం గర్వకారణమన్నారు. సుల్తానా ఉమర్ మహిళలకు ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయోద్దీన్, జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశ బోయిన నర్సింలు, రామ్ పనిధర్ రావు, శ్రీనివాస్, బాలచంద్రం, ప్రవీణ్, నరేష్, వినోద్, నాగరాజు, ప్రశాంత్, ఆంజనేయులు, మనోహర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ బాలికల హాస్టల్‌ను పరిశీలించిన సీనియర్ సివిల్ జడ్జి



నవ తెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని డిగ్రీ ఎస్సీ బాలికల హాస్టల్‌ను జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ, సీనియర్ సివిల్ జడ్జి స్వాతిరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థులు గదులను, వండిన పదార్థాలను, నిత్యావసర వస్తువులను పరిశీలించారు. చట్టాల గురించి విద్యార్థినులకు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకుని జీవితంలో ఎదగాలని సూచించారు. చట్టపరమైన సమస్యలు పరిష్కారం కోసం, ఇతర హక్కుల కోసం ఎప్పుడైనా జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీని కలవొచ్చని తెలిపారు.

మట్టి దారులకు మహర్దశ



నవతెలంగాణ-చిన్నకోడూరు

మట్టి రోడ్లన్నీ బీటీ రోడ్లుగా తీర్చిదిద్దడానికి చిన్నకోడూరు మండల వ్యాప్తంగా రూ.23.49 కోట్లు మంజూరయ్యాయి. మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అందులో భాగంగా సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం పెద్దకోడూరు గ్రామంలోని బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్రపటాలకు జెడ్పీ చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ, ఎంపీపీ మాణిక్యరెడ్డి హాజరయ్యారు. టెండర్ ప్రక్రియ పూర్తి చేసి కొద్దిరోజుల్లోనే పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, గంగాపురం సొసైటీ చైర్మన్ కనకరాజు, అల్లీపూర్ సొసైటీ చైర్మన్ సదానందం, ఎంపీపీ ఉపాధ్యక్షులు కీసరి పాపయ్య, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఉమేష్ చంద్ర, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వనిత రవీందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుంటయ్య, సర్పంచు లింగమూర్తి, ఎంపీటీసీ సాయన్న, మాజీ ఎంపీటీసీ బాల్ నరసయ్య గ్రామంలోని మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరుడి టెండర్ల ఆదాయం రూ.8.13 లక్షలు



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక (అక్బర్ పేట-భూంపల్లి మండల) పరిధిలోని రామేశ్వరంపల్లిలో గల కూడవెల్లి రామలింగేశ్వర స్వామి మాఘ మాస జాతర (ఈ నెల 21 నుంచి 5 రోజులపాటు జరిగే)కు సంబంధించిన ఆదాయ, వ్యయ టెండర్ల ప్రక్రియ గురువారం దేవాదాయ పరిశీలకులు వి.రంగారావు, ఆలయ ఈవో విశ్వనాథ శర్మ ఆధ్వర్యంలో జరిగింది.

బహిరంగ టెండర్ల ద్వారా వచ్చిన ఆదాయం

కొబ్బరికాయలు రూ.2 లక్షల 40 వేలు,పులిహోర లడ్డు ప్రసాదాలు రూ.3 లక్షల50 వేలు,నూనె గురుగులు రూ.6,500, ప్యాలాలు పుట్నాలు రూ.18,500,కొబ్బరి ముక్కల సేకరణ రూ.2,800,కళ్యాణ మండపం అద్దె రూ.1 లక్ష 70 వేలు (2023 జనవరి 12 నుండి 2024 జనవరి 11 వరకు) మొత్తంగా రామలింగేశ్వర ఆలయానికి బహిరంగ టెండర్ల ద్వారా రూ.8 లక్షల 13 వేల ఆదాయం సమకూరిందన్నారు.

వ్యయం

దేవస్థానానికి పూలు అలంకరణ,భక్తులకు క్యూలైన్ ఏర్పాటు రూ.1 లక్ష 60 వేలు, లైటింగ్ డెకరేషన్ రూ.45 వేలు, ఆలయ పరిసరాలు పారిశుధ్యం పరిశుభ్రత రూ.35 వేలు,లెవలింగ్ రూ.2900 మొత్తంగా రూ.2 లక్షల 69 వేలు వ్యయానికి సంబంధించిన వేలం జరిగిందన్నారు.అర్చకులు సంకేత్ శర్మ తోపాటు కూడవెల్లి,రామేశ్వరంపల్లి గ్రామస్తులు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నవతెలంగాణ కృషి



నవ తెలంగాణ-మిరుదొడ్డి

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నవతెలంగాణ పత్రిక ఎంతగానో కృషి చేస్తోందని ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, ఎంపీపీ గజ్జల సాయిలు, డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య, జెడ్పీటీసీ లక్ష్మీ లింగం, మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ అన్నారు. గురువారం మిరుదొడ్డి మండల కేంద్రంలో నవతెలంగాణ దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పని చేస్తున్నాయ న్నారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదన్నారు. తెలంగాణ ఉద్యమంలో దినపత్రికలు కీలకంగా పని చేశాయన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాలరాజు, జోగ్గారి బాల నరసింహులు, కిష్టయ్య, సిద్ధి భారతి భూపతి గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం గౌడ్, బంజర శ్రీనివాస్ సుక్క శంకర్, హైమద్ పాల్గొన్నారు.

అనుమానాస్పద వ్యక్తిని చితకబాదిన గ్రామస్తులు

చికిత్స పొందుతూ మృతి



నవతెలంగాణ-మెదక్ రూరల్

అనుమానాస్పందనంగా వ్యవసాయ పంట పొలంలో తిరుగుతున్న వ్యక్తిని చుట్టుపక్కల వారు గమనించి పట్టుకొని పిడి గుద్దులతో చితకబాదడంతో అతను మృతి చెందిన సంఘటన మండలంలోని పేరూరులో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... పాపన్నపేట మండలం జయపురం గ్రామానికి చెందిన లేగల కుమార్(39) కూలీ పని చేస్తూ జీవిస్తున్నాడు. కూలీ పనికి పోయి తిరిగి వెళ్లే సమయంలో మార్గమధ్యలో మెదక్ మండలం పేరూరు వ్యవసాయ పొలంలో బోరు స్టార్టర్ వద్ద అనుమానాస్పదంగా తిరిగాడు. దీంతో చుట్టుపక్కల వారు గమనించి అతన్ని పట్టుకుని చితకబాదారు. అనంతరం అతన్ని మెదక్ ఆసుపత్రికి తరలించగా చికిత్త పొందుతూ మృతి చెందాడు. అతని భార్య శోభ ఫిర్యాదు మేరకు మెదక్ రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


ఏడో తరగతి విద్యార్థినికి ప్రశంస



నవతెలంగాణ-తొగుట

రాష్ట్రస్థాయిలో స్థానం సాధించడం గర్వకారణమని సర్పంచ్ బొడ్డు నర్సింలు అన్నారు. తెలంగాణ విద్యా శాఖ 50వ రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక, గణిత పర్యావరణ, ఇన్స్పైర్ అవార్డ్ మానక్ ప్రదర్శన-2023ను నిర్మల్ జిల్లాలో నిర్వహించారు. చందాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న శరణ్యకు ప్రదర్శనలో ప్రశంసాపత్రం అందించారు. ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
శుక్రవారం 13 జనవరి 2023



స్వచ్ఛందంగా సేవ చేస్తున్న విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నారాయణఖేడ్



ఖేడ్ పట్టణానికి చెందిన 1983-84 పదో తరగతి బృందం మిత్ర సోషల్ సర్వీసెస్‌ను ఏర్పాటు చేసుకుని సమాజంలో పలు సేవా కార్యక్రమాలు (అనాథులకి దుపాట్ల పంపిణీ,బట్మింటిన్, చేస్,క్యారమ్ వంటి ఆటలలో ప్రతిభ ఉన్న వారికీ ప్రోత్సహించడం) నిర్వహిస్తున్న విద్యార్థులకు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తీరిక లేని వ్యవస్థలో బతుకుతున్న ఒకప్పటి స్నేహితులు అందరూ ఏకమై ఇటువంటి కార్యక్రమాలు చేయటం ఆదర్శనీయమన్నారు. మున్ముందు మరిన్ని కార్యక్రమాలు చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేను మిత్ర సోషల్ సర్ సర్వీసెస్ సభ్యులు సన్మానించి మెమోంటాను అందించారు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్ బుజ్జి, మున్సిపల్ వైస్ చైర్మెన్ పరుశురాం, కౌన్సిలర్ మహీంద్రాకర్ వివేకానంద, బీఆర్ఎస్ నాయకులు సత్యం సేట్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఎల్వోసీ అందజేత

నవతెలంగాణ-నారాయణఖేడ్



అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబాలకు వైద్య ఖర్చుల నిమిత్తం క్యాంప్ ఆఫీస్‌లో గురువారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఎల్వోసీలను అందజేశారు. మొహమ్మద్ శరుఫో ద్దిన్ భార్య ఆసియా బేగానికి రూ.1,00,000, అలాగే మాజిద్ కుమారుడు లతీఫ్‌కు రూ.2,00,000 ఎల్వోసీలను అందజే శారు. మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు లాయిక్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ..



సంగారెడ్డి జిల్లా తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవ సంఘ్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. బీఆర్ఎస్ నాగల్గిద్ద మండలాధ్యక్షులు పండ రి, ఖేడ్ మండల ఎంపీపీ తనయులు రమేష్ చౌహాన్, బంజా రా సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని అంతారం ఉన్నత పాఠశాలలో గురువారం సర్పంచ్ ఎల్ల శంకర్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సమక్షంలో రంగవల్లికల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరో తరగతి నుండి పదో తరగతి విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ముగ్గు అనేది ఇంటి వాకిలిలో ఇంటి లోపల అందంగా అలంకరించుకునే.. ప్రాచీన కాలం నుండి వస్తున్నా భారతీయ సంప్రదాయం అన్నారు. దీన్ని మన ఉత్తర భారత దేశంలో రంగోలి అని పిలుస్తారన్నారు. ఈ సాంప్రదాయం గొప్పది అని, ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థులను ప్రశంసించారు.



30 మంది యువకుల రక్తదానం

నవతెలంగాణ-మనూర్

యువజన దినోత్సవం సందర్భంగా ఎస్‌బీఐఫౌండేషన్, భవిష్యభారత్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ సహకారంతో గురువారం ఉసిరికపల్లిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 30 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేందర్ రావు, గ్రామ పెద్దలు వెంకట్ రావు, అనిల్ రావు, ఖేడ్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు ముజాహెద్ చిస్తీ,సభ్యులు సంతోష్ రావు పాటిల్, బిరాధర్ శివశంకర్ భవిష్య భారత్ ప్రాజెక్టు మేనేజర్ వినయ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోషయ్య మృతదేహానికి నివాళ్లర్పించిన నగేష్ శెట్కార్

నవతెలంగాణ-నారాయణఖేడ్

మండలంలోని సంజీవ్‌రావుపేట్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు పోశెట్టి పోషయ్య బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకొని నగేష్ శెట్కర్ గురువారం పోషయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. నారాయణఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తహీర్ అలీ, నారాయణఖేడ్ పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిలు పటేల్, నారాయణఖేడ్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, కాంగ్రెస్ పార్టీ సీనయర్ నాయకులు జి . మణ్యయ్య పాల్గొన్నారు.



జనార్దన్ రెడ్డి చిత్రపటానికి నివాళ్లర్పించిన సంజీవరెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎల్పీ నేత కీర్తిశేషులు పి.జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గురువారం గాంధీభవన్‌లో టీపీసీసీ ఉపాధ్యక్షులు డా.పట్లోల సంజీవ రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కాగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కూసుమ్ కుమార్ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన పి.జనార్దన్ రెడ్డి అంకిత భావంతో కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేశాడన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-సదాశివపేట

మండలానికి చెందిన 15 మంది లబ్దిదారులకు రూ.5,42,500 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండటమే సీఎం కేసీఆర్ ధ్యేయమన్నారు. కాగా లబ్దిదారుల తరపున సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడిల సుధీర్ రెడ్డి, సొసైటీ చైర్మెన్ రత్నాకర్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మునిగే నవీన్, ఎంపీటీసీలు సున్నిత సుధాకర్, మాధవరెడ్డి, అహ్మద్, సర్పంచులు లక్ష్మారెడ్డి, కలావుద్దీన్, సంగమేశ్వర్, భాను తదితరులు పాల్గొన్నారు.

నంది కందిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం..

నందికంది గ్రామంలో రాచర్ల విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ (యునైటెడ్ క్రికెట్ లీగ్ మ్యాచ్)ను చింతా ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నందికందిలో ఇటువంటి క్రికెట్ మ్యాచ్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రాచర్ల విజయభాస్కర్ రెడ్డి ముందుకొచ్చి ఈ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ రాజేందర్ రెడ్డి, కోచ్ శ్రీనాథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కుందన రాజు, ఉపసర్పంచ్ సునీల్, ఎంపీటీసీ సున్నిత సుధాకర్, పార్టీ మండలాధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, ఆత్మకూర్ నగేష్, వెల్టూర్ సర్పంచ్ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ పేట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి ప్రదాత వివేకానంద

> స్వామీ వివేకానందా 160 జయంతిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆయన జయంతి రోజును ప్రతీయేడు యువజన దినోత్సవంగా నిర్వహిస్తున్న విషయం విధితమే. అయితే చాలా చోట్ల రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు చేపట్టారు. వివేకానంద విగ్రహానికి, చిత్రపటానికి నివాళ్లిర్పించి.. ఆయన స్ఫూర్తి మార్గంలో ప్రతీ ఒక్కరూ నడుచుకోవాలని పిలుపునిచ్చారు.











నవతెలంగాణ-సంగారెడ్డి

యువత జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి స్వామీ వివేకానందుడి స్ఫూర్తిని కొనసాగించాలని మంచి అలవాట్లను అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని గురువారం జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ శరత్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యువత స్వామి వివేకానందుని ఆదర్శాలను, స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. అదనపు కలెక్టర్ రాజర్షి షా, జిల్లా యువజన క్రీడా శాఖాధికారి రామచందర్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : సనాతన ధర్మాన్ని యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. వివేకానంద 160వ జయంతినీ పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణం లోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వామి వివేకానంద తన ప్రసంగాల ద్వారా యువతలో స్ఫూర్తి నింపడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పారని కొనియాడారు. పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, వంగరి అశోక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జహీరాబాద్ : వివేకానంద జయంతిని పురస్కరించుకుని జహీరాబాద్ పట్టణంలోని పద్మశాలి భవనంలో పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, నామ సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు నామ రవికిరణ్ పాల్గొని రక్తదాతలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అన్నారు. ఆయన స్ఫూర్తితో గత కొన్నేండ్లుగా స్వామి వివేకానంద జయంతి రోజున పద్మశాలి యువజన సంఘం వారు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. యువజన సంఘం సభ్యులకు అభినందనలు తెలిపారు. బీజేపీ ఎమ్మెల్యే ఈటలల రాజేందర్, బీజేపీ నాయకులు భాస్కర్,సంతోష్, జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద భారతదేశంలోని గొప్ప తత్వవేత్త మరియు మేధావి అని జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ముహమ్మద్ అస్లాం ఫారూఖీ అన్నారు. స్వామి వివేకానంద జయంతి, 'జాతీయ యువజన దినోత్సవం' సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేటి యువత స్వామి వివేకానంద మరియు ఇతర మేధావుల జీవితల నుండి పాఠాలు నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ రవీందర్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్, డాక్టర్ ఆయేషాబేగం, డాక్టర్ సురేంద్ర, ఎస్.రాములు మహమ్మద్ తన్వీర్, తదితరులు ప్రసంగిస్తూ వివేకానందుని బోధనలు నేటి యువతకు ఎంతో అవసరమన్నారు. అధ్యాపకులు కిరణ్‌మయి, బాలాజీ, సిద్దప్ప, , ప్రీతి, బాదర్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు జోయరియా, ఫాతిమా, అర్బాజ్‌లు ఆంగ్లం, ఉర్దూ భాషల్లో వివేకానంద సందేశాన్ని అందించారు. రాములు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

నారాయణఖేడ్ : ఖేడ్ మున్సిపాలిటీ లోని వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద గల వివేకానందా విగ్రహానికి ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి పూలమాల వేసి జాతీయ యువజన దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశానికి వన్నెతెచ్చిన మహనీయుడు.. వివేకానందా అడుగుజాడల్లో నడవాలన్నారు. ఏఎంసి వైస్ చైర్మెన్ విజయ్ బుజ్జి, మున్సిపల్ వైస్ చైర్మెన్ పరశురాం, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు లయిక్, బీఆర్ఎస్ పార్టీ ఖేడ్ మున్సిపల్ అధ్యక్షులు నగేష్ సేట్, మున్సిపల్ మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌస్ చిస్తీ, సీడీపీఓ సుజాత, నాయకులు శేఖర్, గోపాల్ యాదవ్, రవీందర్ పాల్గొన్నారు.

స్వామి వివేకనందా జయంతిని పురస్కరించుకుని ఖేడ్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, వినయ్, రాజు, చంద్రకాంత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ నారాయణఖేడ్ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. ఇందూర్ విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ నవీన్, నగర సంయుక్త కార్యదర్శి ప్రవీణ్, శివసాగర్, అమూల్ రావ్, అనిల్, కాశి, రాజు, అశోక్, బన్నీ, సాయి, వెంకట్, గణేష్, శంకర్ పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండలంలోని బొంతపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి సర్పంచ్ ఆలేటి నవీన శ్రీనివాస్ రెడ్డి, స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు బిక్షపతి రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ సురభి నాగేందర్‌గౌడ్, ఉపసర్పంచ్ ఆలేటి సంజీవరెడ్డి, నాయకులు సద్ది విజయభాస్కర్ రెడ్డి, వార్డు సభ్యులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ పి.రాములు గౌడ్ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిదాత ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. క్లబ్ అధ్యక్షులు మల్లేశం, కార్యదర్శి వెంకటేశం, యస్. విజయేందర్ రెడ్డి, రామప్ప, రాంగోపాల్, సభ్యులు శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో ఐబీ వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను, యువత శక్తిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన వివేకానంద నేడటి యువతకు స్ఫూర్తి ప్రధాత అన్నారు. ఫోరమ్ ఉపాధ్యక్షుడు సజ్జాద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహాయ కార్యదర్శి శ్రీకాంత్, పాండు, సాయి వరాల, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక ఐబి వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లుఅర్పించారు.. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు రాహుల్ మాట్లాడుతూ.. 39 ఏళ్ళు జీవించినా భారతజాతికి శాశ్వత మార్గదర్శిగా నిలిచిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అఖిల్, నవీన్, దినేష్, శ్రీకాంత్, సంతోష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజన్న ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 160 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షులు గదీఖాన విజయ్ భాస్కర్, జిల్లా కోశదీకరి చాపల హనుమంత్ , జిల్లా ఆర్గానిసర్ సుధాకర్, సంగారెడ్డి కన్వీనర్ యాదగిరి, కొత్తలపూర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా గురువారం జోగిపేటలో బీజేపీ, విశ్వహిందూ పరిషత్, అనుబంధ సంఘాలు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అందోల్ లోని వివే కానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బీజేపీ జిల్లా నాయకులు ప్రభాకర్ గౌడ్, సుమన్, సతీష్, విశ్వహిందూ పరిషత్ నాయకులు కరుణేశ్వర్, రామకృష్ణ, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం, మాజీ బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ గౌడ్, దళిత సంఘం నాయకులు మోహన్ వేర్వేరుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

శ్రీ అక్షయ జూనియర్ కాలేజ్‌లో..



నవతెలంగాణ-సంగారెడ్డి

స్వామి వివేకనంద జయంతి పురస్కరించుకొని జాతీయ యువజన ఉత్సవాలు సందర్భంగా స్థానిక శ్రీ అక్షయ జూనియర్ కాలేజీలో యూత్ ఫెస్ట్ 2023 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కమిషనర్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ చక్రపాణి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని ఆర్థిక సామాజిక శాస్త్ర సాంకేతిక భౌగోళిక జాతీయ అంతర్జాతీయ అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కాలేజీ యాజమాన్యం 2019-20, 2020-21, 2021-22 విద్యా సంవత్సరంలో ఇంటర్‌లో అత్యు త్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శ్రీ అక్షయ గోల్డ్ సిల్వర్ మెడల్స్ ప్రైస్‌లు ప్రదానం చేశారు. శ్రీ అక్షయ యూత్ ఫస్ట్ సందర్భంగా ఈనెల 9 నుండి 12 వరకు నిర్వహించిన వివిధ రకాల కార్యక్రమాలు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మాజీ డిప్యూటీ రిజిస్ట్రార్ శేషగిరిరావు, మాజీ జాయింట్ సెక్రటరీ దివాకర్ విద్యా ర్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల కరస్పాండెంట్ వీరప్ప, ప్రిన్సిపాల్ శ్రీశైలం, డైరెక్టర్ భానుచం దర్‌రెడ్డి, రాజుగౌడ్, సుధాకర్‌జోషి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎల్లంకి డిగ్రీ కళాశాలలో..

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఎల్లంకి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు స్వామి వివేకానంద ఆదర్శంగా తీసుకొని తమ ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శోభన్ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి






నవతెలంగాణ-కంగ్టి

ఈనెల 18న రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభంకానున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని.. విస్తృతంగా అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించిన అవగా హనా సదస్సులో ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. 2018 మాదిరిగానే ఈసారి కూడా కంటి వెలుగు కార్యక్రమం నిర్వహి స్తున్నట్టు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నదన్నారు. కంటి పరీక్షలు నిర్వహించి మందులు, అద్దాలు అందిస్తారన్నారు. అవసరమైతే కంటి ఆపరేషన్లు సైతం ఉచితంగా చేస్తారన్నారు. అనంతరం పలువురికి సీఎంఆర్ఎఫ్, చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, అంజనేయులుషేట్, వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఏష్కి గంగారాం, డా. చౌహాన్, ఎంఈఓ శంకర్, సర్పంచులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : కంటి వెలుగు కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు, అమీన్‌పూర్ జెడ్పీటీసీ గంగుల సుధాకర్ రెడ్డి కోరారు. అమీన్‌పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో పాల్గొని మాట్లాడారు. 18 నుండి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కంటి పరీక్షలు నిర్వహింస్తారన్నారు. ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్ సుగుణ భాయ్, వైద్య అధికారి ఎం. దీప్తి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేశ్వర్, ఎంపిఓ రాజకుమార్ గౌడ్, కృష్ణారెడ్డిపేట సర్పంచ్ ఏర్పుల కృష్ణ, ఉపసర్పంచ్ ఎండి పహీం, ఐలాపూర్ సర్పంచ్ మల్లేష్, సుల్తాన్ పూర్ సర్పంచ్ పట్నం నర్సమ్మ, దాయరా సర్పంచ్ భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : వట్‌పల్లి రైతు వేదికలో మండల అభివృద్ధి అధికారుల అధ్యక్షతన తాలేల్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహిం చారు. అయితే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులందరూ హాజరు కాలేదు.చాలామంది సర్పంచులు, ఎంపీటీసీలు డుమ్మా కొట్టారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు కూడా పాల్గొనలేదు. కలెక్టర్ ఆధ్వర్యంలో స్పష్టమైన ఆదేశా లు జారీ చేసినప్పటికీ గైర్హాజరు కావడం గమనార్హం. మండల పరిషత్ అధ్యక్షురాలు పత్రి కృష్ణవేణి మాట్లా డుతూ.. కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవా లన్నారు. డాక్టర్ సత్యనారాయణ, ఎంపీడీవో జగదీశ్వర్, ఎంపీఓ యూసుబ్, స్థానిక సర్పంచ్ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : అన్నారం పంచాయతీలో ఇంచార్జ్ సర్పంచ్ మేడిపల్లి మురళి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మధుకర్ ఆధ్వర్యంలో గురువారం కంటివెలుగు కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా కేంద్రం నుండి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కంటి వెలుగు డాక్టర్లు వస్తారని.. అందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వార్డు సభ్యులు సంఘం శేఖర్ గౌడ్, లక్ష్మణ్, కార్యదర్శి సుదర్శన్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఉన్నారు.



మైలాన్ పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

మైలాన్ పరిశ్రమ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య డిమాండ్ చేశారు. మైలాన్ పరిశ్రమ యజమాన్యాన్ని అరెస్టు చేయాలంటూ గురువారం పటాన్‌చెరు డీఎస్పీ భీమ్‌రెడ్డి, చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ప్రవీణ్ కుమార్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామిక వాడలో గల మైలాన్ పరిశ్రమలో ప్రమాదం జరగడానికి యజమాన్య నిర్లక్ష్య వైఖరే కారణమని ఆరోపించారు. ముగ్గురు ప్రాణాలు పోవడానికి కారణమైన యజమాన్యాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. అరెస్టు కచ్చితంగా చేయాలని ఆయన డిమాండ్ చేశారు, అలాగే పరిశ్రమలో భద్రత చర్యలు ఏమాత్రం లేవని ఆయన అన్నారు, గతంలో కూడా అనేక సార్లు ప్రమాదాలు జరిగాయని అన్నారు, పరిశ్రమ యజమాన్యం పై చెట్టరీత్య చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో కార్మికులకు అండగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు కేటాయించకుంటే.. ఆక్రమించుకుంటాం

నవతెలంగాణ-సంగారెడ్డి

రాజీవ్ గృహకల్ప లబ్దిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వకుంటే లబ్దిదారులతో కలిసి ఆక్రమిస్తామని సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా కార్యదర్శి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మహిళా ప్రాంగణం దగ్గర ఉన్న రాజీ గృహకల్ప ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. 2009లో రాజీవ్ గృహకల్ప ఇండ్ల కోసం 216 మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అప్పులు చేసి.. బంగారం తాకట్టు పెట్టి మరీ రూ.49,000 రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించారన్నారు. ఇక సొంతిల్లు వస్తుందని అనుకుంటే.. ఏండ్లు నుంచి ఇండ్లు మంజూరు చేయడం లేదన్నారు. వెంటనే వారికి ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పార్టీ నాయకులు షబ్బీర్, బాలరాజు, మల్లేశం, రాము, పంతులు రాజేష్ పాల్గొన్నారు.



అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదు

నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రభుత్వ భూముల్లో అక్రమంగా ఎవరైనా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అమీన్‌పూర్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్ శర్మ హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ ఆదేశాల మేరకు అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని 999 సర్వే నెంబర్‌లో చేపట్టిన పలు నిర్మాణాలను రెవెన్యూ సిబ్బందితో కలిసి నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని కోరారు. ప్రభుత్వ స్థలాల్లో ఎవరైనా సరే అక్రమంగా నిర్మాణాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్ శర్మ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



దుకాణ సముదాయంలోని అక్రమ నిర్మాణాలు కూల్చేస్తాం

ఎంపీడీవో ఉమాదేవి

నవతెలంగాణ- రామాయంపేట

రామాయంపేట మండల పరిషత్ దుకాణ సముదాయంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను నాలుగు రోజుల్లో కూల్చేస్తామని రామాయంపేట ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. నవ తెలంగాణలో 'ప్రభుత్వ ఆస్తిని అమ్ముతుండ్రు' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించి ఈ నెల 10న జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో చర్చించారు. గురువారం ఎంపీడీవో ఉమాదేవి 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశంలో చేసిన తీర్మానం మేరకు నాలుగు రోజుల్లో దుకాణ సముదాయాలలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన రెండు షట్టర్లను కూల్చేస్తామని ఆమె తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

నవతెలంగాణ స్పందన

నవతెలంగాణ 3
మెదక్
శుక్రవారం 13 జనవరి 2023





చికెన్ ధరలు (కే.జి)

- ఫారంరేటు - రూ.115
- రిటైల్ - రూ. 137
- విత్‌స్కిన్ - రూ. 199
- స్కిన్‌లెస్ - రూ. 226

గొల్ల కురుమల కొట్టాల స్థలాలకు పట్టాలు అందజేయాలి

సీఐటీయూ జిల్లా నాయకురాలు బాలమణి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో గొల్ల కురుమలు వేసుకున్న గొర్ల కొట్టాల స్థలాలకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరుతూ గురువారం డిప్యూటీ తహసీల్దార్ గంగా ప్రసాద్‌కు మెదక్ జిల్లా సీఐటీయూ నాయకులు బాలమణి ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బాలమని మాట్లాడుతూ కల్వకుంట గ్రామానికి చెందిన గొల్ల కురుమలు దాదాపు 18 సంవత్సరాల నుంచి సర్వేనెంబర్ 938, 939, 940, నెంబర్లలో కొట్టాలు వేసుకొని గొర్రెలను కాసుకొని కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలకు గొర్లను పంపిణీ చేసిందని గొర్ల కొట్టాల స్థలానికి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చినట్లయితే శాశ్వతంగా కొట్టాలు వేసుకొని జీవనోపాధి పొందుతారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బాస దేవరాజు, రామస్వామి, బిక్షపతి, గుర్ర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన ఎఫ్‌సీఐ ప్రతినిధి వివేక్ అగర్వాల్



నవతెలంగాణ-నర్సాపూర్

రేషన్ దుకాణాలను ఎఫ్‌సీఐ ప్రతినిధి వివేక్ అగర్వాల్ గురువారం తనిఖీ చేశారు. నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండు దుకాణాలను నర్సాపూర్ మండల పరిధిలోని మూసాపేట్, నాగులపల్లి జక్కపల్లి గ్రామాలలోని రేషన్ దుకాణాలను తనిఖీ చేసి కొలతలను, ఈపాస్ మిషన్‌ను పరిశీలించారు, అనంతరం రేషన్ దుకాణాల డీలర్లు బియ్యాన్ని ఉచితంగా ఇస్తున్నారా లేక డబ్బులకు ఇస్తున్నారా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలని రేషన్ డీలర్లకు సూచించారు. మూసాపేటలోని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి బియ్యాన్ని పరిశీలించి విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని తిని రుచి చూశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎఫ్‌సీఐ అధికారి గణేష్ , రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్ ఉన్నారు,

సీఎంఆర్‌ఎఫ్‌తో ఆదుకుంటున్న సీఎం

జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మెరుగైన వైద్యం కోసం కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి ఒక్కరిని సీఎం కేసీఆర్ ఆదుకుంటున్నట్లు జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని ఏడుగురు లబ్దిదారులకు మంజూరైన సుమారు మూడు లక్షల రూపాయల వరకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను గురువారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వంలో కూడా అందించని విధంగా సీఎంఆర్‌ఎఫ్ నిధులను దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి అందిస్తూ ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మా కమిటీ డైరెక్టర్ బండారు భిక్షపతి, నాగేందర్‌రెడ్డి, మహేందర్‌గౌడ్, మాజీ మండల యువత అధ్యక్షులు వంగాల రమేష్‌గౌడ్, అంజనేయులు, బండి నరెందర్‌గౌడ్, సుదాకర్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యల

జిల్లా వైద్యాధికారి చంద్రు నాయక్




నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

జిల్లాలో వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి చంద్రు నాయక్ అన్నారు. గురువారం పెద్ద శంకరంపేటలోని పీహెచ్‌సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించి, ఆసుపత్రి ఆవరణలో పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు, ప్రతి వైద్య శిబిరంలో దాదాపు 150 మందికి కంటి వెలుగు చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కంటి వెలుగుపై గ్రామాలలో అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్లు ఏఎన్‌ఎంలు వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సారిక సిబ్బంది సంపూర్ణ భూమయ్య రామ్మోహన్ వెంకటేశం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



కొరియర్ సర్వీస్‌లో పనిచేస్తున్న యువకుడు బైక్‌పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు వెనక నుంచి వచ్చిన కంటేనర్ ఢీకొట్టడంతో కింద పడి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం జరిగింది. మృతుడి భార్య నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన చిన్నోల్ల యాదగిరి (26) మనోహరాబాద్ మండలంలోని దండుపల్లిలో నివాసముంటున్నట్లు తెలిపారు. కొంపల్లిలోని ఓ ప్రైవేటు పరిశ్రమలో కొరియర్ బాయ్‌గా పనులు చేస్తూ జీవిస్తున్నట్టు తెలిపారు. కాగా గురువారం ఎప్పటి లాగే తన బైక్‌పై కొంపల్లిలోని పరిశ్రమకు దండుపల్లి నుంచి బయలుదేరి వెళుతుండగా మార్గ మధ్యలోని కాళ్ళకల్ బస్టాప్ వద్దకు రాగానే హర్యానాకు చెందిన కంటేనర్ లారీ డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుతూ వెనక నుంచి బైక్‌ను ఢీకొట్టినట్టు తెలిపారు. దాంతో చిన్నోల్ల యాదగిరి తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మనోహరాబాద్ ఎస్ఐ సందీప్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యువత వివేకానంద అడుగుజాడల్లో నడవాలి















- ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్ రూరల్

స్వామి వివేకానంద అడుగుజాడల్లో యువత నడవాలని మెదక్ మ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బలమే జీవనం, బలహీనతే మరణం అన్న వివేకానందుని మాటలను యువత ప్రతిక్షణం గుర్తుంచుకోవాలని సూచించారు.ప్రపంచ దేశాలలో మన దేశానికి గుర్తింపు తెచ్చిన వ్యక్తి వివేకనంద అన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్. చంద్రపాల్,ఆత్మ కమిటీ చైర్మన్ యం.అంజ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు యం. గంగాధర్, కౌన్సిలర్లు జయరాజ్, లక్ష్మినారాయణ గౌడ్, వసంత్ రాజ్,కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ ఉమర్, నాయకులు రాగి. అశోక్, దుర్గాప్రసాద్, ప్రభు రెడ్డి, కొర్వి. రాములు, జుబేర్, ముజీబ్, మధు, మల్లేష్, ఎన్కెపల్లి సర్పంచ్ బద్రి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ పట్టణంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎంపీపీ కార్యాలయ ఆవరణలో ఉన్న వివేకానంద విగ్రహానికి వివిధ పార్టీల, యువజన సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు వల్లాస్ మల్లేష్ గౌడ్, కౌన్సిలర్లు బుచ్చేష్ యాదవ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట : బలమే జీవనం బలహీనతే మరణం యువత మేల్కొని లక్ష్యాన్ని చేరేవరకు విశ్రమించొద్దని వివేకానంద చెప్పిన మాటలు ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని తపస్ చేగుంట మండల అధ్యక్షులు వెంకటేష్ అన్నారు. చేగుంట పట్టణ కేంద్రంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ చేగుంట మండల అధ్యక్షులు రావుల వెంకటేష్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ఇచ్చిన సూక్తులు యువతను చాలా ప్రభావితం చేసిందన్నారు. బలమే జీవనం బలహీనతే మరణం, యువ యువత మేలుకో లక్ష్యాన్ని చేరేవరకు విశ్రమించొద్దని, ఎగిసే పడే అలలే నాకు ఆదర్శమని, పడతాయని కాదు పడి లేచినందుకు అని, మందలో ఒకరిగా కాకుండా వందలో ఒకరిగా ఉండాలని వివేకానందుడు అన్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, వై.మాధవి, రాజేశ్వర్, రాధా, పద్మజా, లలిత, సరస్వతి, సుధాకర్ రెడ్డి, రాథోడ్, చక్రవర్తి శర్మ, ఈశ్వరయ్య, జి మాధవి, శారదా రఘుపతి, సునంద, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్ : భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహానుభావుడు స్వామి వివేకానంద అని, నవ్య భారత యువజన సంఘం అధ్యక్షులు నాయకోటి భాస్కర్ అన్నారు. గురువారం టేక్మాల్ బస్టాండ్ ఆవరణంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సనాతన హిందూ ధర్మాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహానుభావుడు అని గుర్తు చేశారు. నేటి యువత ఆయన మార్గంలో నడవాల్సిన బాధ్యత ఉందన్నారు. నానాటికి భారతదేశ, విలువలు దిగజారిపోతున్నాయని, వాటిని కాపాడాల్సిన బాధ్యత యువతపైన ఉందన్నారు. వివేకానందుని జీవిత చరిత్ర పాఠాలను యువత చదవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, ఎంపీపీ చింత స్వప్న రవి. టీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్, కాంగ్రెస్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ మజార్, టేక్మాల్ సర్పంచ్ ప్రజా ఆర్టీసీ ఎంప్లాయ్ యూనియన్ నాయకులు, యూసుఫ్, యువజన సంఘాల నాయకులు ఉన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్) : యువత స్వామి వివేకానంద అడుగు జాడల్లో నడిచి ఆయన ఆశయాల సాధనకోసం పాటుపడాలని రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు, కాళ్లకల్ గ్రామ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం స్వామి వివేకానంద 160 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వివేకానంద విగ్రహానికి సర్పంచ్ నత్తి మల్లేష్‌తో కలిసి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి యువత వివేకానంద ఆశయాల సాధన కోసం పాటుపడాలని సూచించారు. అలాగే మండలంలోని పర్కిబండలో గ్రామపంచాయితీ ఆవరణలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, సర్పంచ్ పూల అర్జున్ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్‌తో పాటు నాయకులు కనిగిరి రవి, వార్డు సభ్యులు ముస్తఫా, ఇంద్రసేనా, దండు సత్యనారాయణతో పాటు రాజశేఖర్‌గౌడ్, నర్సింలు, కాంతారావ్, అరవింద్‌రెడ్డి, నరహరి, శ్రీరాం, వీరాస్వామి, మల్లేష్, శివకుమార్, గణేష్‌లతో పాటు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్ : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పలు యువజన సంఘాల నాయకులు, ఆర్ వి ఎస్ స్వచ్ఛంద సంస్థ, శ్రీ సరస్వతి శిశు మందిర్, పలువురు నాయకులు పేటలోని స్వామి వివేకానంద విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువత స్వామి వివేకానందుని అడుగుజాడల్లో పయనించాలని పలువురు సూచించారు. యువత మేల్కొని గమ్యం చేరేవరకు విశ్రమించకూడదని యువకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేట సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్, మండల బీజేపీ అధ్యక్షులు కోణం విట్టల్, పేట ఉపసర్పంచ్ దశరథ్, శిశు మందిర్ ప్రధానాచార్యులు వీరప్ప,, ప్రబంధకారిణి సభ్యులు పున్నయ్య, బొట్ల ప్రకాశం, మాణిక్ రెడ్డి, రాఘవులు, ఆర్‌విఎస్ సంస్థ బాధ్యులు గంగారెడ్డి, సంగమేశ్వర్, మైసయ్య యువజన సంఘాల బాధ్యులు జైహింద్ రెడ్డి, సీతారామారావు, సర్వేష్ , నల్గొండ మధు, శైలేష్ , ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని మల్కాపూర్ కొత్తపేట బూరుగుపల్లి తదితర గ్రామాలలో కూడా యువకులు వివేకానంద స్వామి జయంతిని వైభవంగా నిర్వహించారు.

నవతెలంగాణ-హవెలిఘనపూర్ : నేటి యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి రాజశేఖర్, తహసిల్దార్ నవీన్ కుమార్‌లు అన్నారు. గురువారం వివేకానంద జయంతి ఉత్సవాలు హవేలీ ఘనాపూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది తాళ్లపల్లి రాజశేఖర్ పాల్గొని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద చరిత్రలో నిలిచిపోయిన వ్యక్తి అని, నాడు చికాగో సభలో ప్రపంచ సామాజికవేత్తల నడుమ ప్రసంగాన్ని మొదలుపెట్టి దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సవిత శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఎస్‌ఎంసి చైర్మన్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు అవినాష్, పోలీస్ సిబ్బంది మల్లేశం, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. తొగుట గ్రామంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి గురువారం నిర్వహించారు. స్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఐటి సెల్ మెదక్ సురేష్ కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్యామ్, భూత అధ్యక్షులు యాదగిరి, మహిపాల్, దయాకర్, సురేందర్, నరేష్, కమలాకర్‌లు పాల్గొన్నారు.

బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలి

- అదనపు కలెక్టర్ రమేష్



నవతెలంగాణ-మెదక్ రూరల్

బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా వచ్చే ఏప్రిల్ మాసం నుంచి జిల్లాలోని 2,14,890 రేషన్ కార్డుదారులకు 529 చౌక ధర దుకాణాల ద్వారా పోర్టిఫీడ్ బియ్యాన్ని అందించనున్నామని అదనపు కలెక్టర్ రమేష్ తెలిపారు. జాతీయ ఆహార భద్రతలో భాగంగా గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విజిలెన్స్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ విటమిన్లు, మినరల్స్, ఐరన్‌తో కూడిన బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం అందరు రేషన్ కార్డుదారులకు, అంగన్‌వాడి కేంద్రాలకు, మధ్యాహ్నం భోజన పథకానికి పాఠశాలలకు, సంక్షేమ వసతి గృహాలకు పోర్టిఫీడ్ బియ్యాన్ని అందించాలని నిర్ణయించిందన్నారు. ఇప్పటికే కొన్ని అంగన్వాడీ కేంద్రాలలో వసతి గృహాలలో పోర్టిఫీడ్ బియ్యాన్ని విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. పోషకాహార లోపం వల్ల చాలా మంది రక్తహీనతతో బాధపడుతున్నారన్నారు. పిల్లలలో వయస్సుకు తగ్గ ఎదుగుదల లేదని గుర్తించిన ప్రభుత్వం పోర్టిఫీడ్ బియ్యాన్ని సరఫరా చేయాలని నిర్ణయించిందన్నారు. బియ్యం నాణ్యత, పరిమాణంలో రాజీ పడవద్దని. ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తేవాలని సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు. ప్రజలకు, విద్యార్థులకు సేవ చేయడంలో అధికారులు అంకిత భావంతో పనిచేయాలని, ప్రపంచ దేశాలలో మంచి ఆరోగ్య దేశంగా ఉండేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ వెంకట శైలేష్, డీఆర్‌డీఓ శ్రీనివాస్, డీఎస్ఓ శ్రీనివాస్, జిల్లా ఎస్‌సీ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి మహిళా శిశు సంక్షేమాధికారి బ్రహ్మాజీ, లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్, వినియోగదారుల ఫోరమ్ అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

యువత చెడు వైపు వెళ్లకుండా క్రీడలు దోహదం

- ఓటమి జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పుతుంది
- క్రీడా పోటీలు నిర్వహిస్తున్న పోలీసులు అభినందనీయులు
- మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-రామాయంపేట



యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేం దర్ రెడ్డి అన్నారు. రామాయంపేట సీఐ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సర్కిల్ పరిధి క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం గురువారం స్థానిక కళాశాల మైదానంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ క్రీడలు చెడు అలవాట్లకు దూరంగా ఉంచడంతోపాటు, ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగపడుతుందన్నారు. అలాగే దేన్నైనా ఎదుర్కొంటామనే ధైర్యం వస్తుందని తెలిపారు. ఆటల్లో గెలుపోటములు సహజమని, ఓటమి జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పుతుందన్నారు. క్రీడలతో మానసికంగానే కాకుండా శారీరకంగా దృడంగా ఉంటారని అన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి క్రీడా పోటీలు నిర్వహించిన రామాయపేట సీఐ చంద్రశేఖర్ రెడ్డి తో పాటు ఎస్సైలను పోలీస్ సిబ్బందిని ఆమె అభినందించారు.

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరం

ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నా రు. ఐదు రోజులపాటు జరిగిన ఈ క్రీడల్లో సుమా రు 1000 మంది క్రీడాకారులు పాల్గొనడం గొప్ప విషయమన్నారు. ఇందుకు కృషి చేసిన రామయంపేట సర్కిల్ పోలీసులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ బాలస్వామి, మెదక్ డీఎస్పీ సైదులు, ఎంపీపీ బిక్షపతి, మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, పిఏసీఎస్ చైర్మెన్ బాదే చంద్రం ,ఎఎంసీ చైర్మెన్ సరాపు యాదగిరి, ఎస్ఐలు రంజిత్ కుమార్, శ్రీనివాసరెడ్డి, సుభాష్, తహసీల్దార్ మనన్, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, కౌన్సిలర్ దేమే యాదగిరి, పార్టీ నాయకులు దేవుని రాజు, సిద్ధిరామిరెడ్డి, చింతల రాములు, మెట్టు యాదగిరి, ఎస్.కె హైమద్‌తో పాటు మూడు మండలాల నుంచి సర్పంచులు, ఎంపీటీసీలు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి



నవతెలంగాణ పెద్దశంకరంపేట : తెలంగాణ ప్రభుత్వం ఈనెల 18 నుంచి ప్రారంభించనున్న కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. గురువారం పెద్దశంకరంపేటలో ఏర్పాటు చేసిన వైద్య సిబ్బంది సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో వైద్య సిబ్బంది ఏఎన్‌ఎంలు ఆశా కార్యకర్తలు, ఇంటింటికి తిరుగుతూ కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో కంటి సమస్యలను గుర్తించి వైద్య శిబిరం ఏర్పాటు చేసినప్పుడు వారికి సరైన చికిత్సను అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ పేట సర్పంచ్ అలుగుల సత్యనారాయణ ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షుడు సురేష్ గౌడ్, ఎంపీడీఓ రఫిక్కునిస మండల వైద్యాధికారి సారిక, పీహెచ్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంటిపాపలను కాపాడుకుందాం

నవతెలంగాణ-టేక్మాల్



మనిషి శరీరంలో ముఖ్యమైన భాగం కండ్లు అని, ఆ కండ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని జిల్లా వైద్య అధికారి హరిచంద్ర నాయక్ అన్నారు. గురువారం టేక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని 18వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. ప్రజలందరూ ఆయా గ్రామాలలో కేటాయించిన తేదీల వారిగా సమయా నుకూలంగా, వచ్చి కంటి పరీక్షలను చేయించుకోవాలని ఆయన సూచించారు. అవసరం ఉన్న వారందరికీ ప్రభుత్వమే రవాణా ఖర్చులు భరిస్తూ ఆపరేషన్లు చేయించి ఇంటి దగ్గరకి, చేర్చి మందులు, కంటి అద్దాలను పంపిణీ చేస్తుందని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజా ప్రతినిధులు సహకరించాలి

కంటి వెలుగు కార్యక్రమానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలపైన ఉందని డాక్టర్ శాలిని అన్నారు. మండల పరిషత్ అత్యవసర సమావేశాన్ని ఎంపీపీ చింత స్వప్న రవి అధ్యక్షతన నిర్వహించారు. ప్రజాప్రతినిధులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. గ్రామస్థాయిలో అంగన్వాడీలు ఆశా వర్కర్లు, ప్రజా ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఒక్కొక్క గ్రామానికి ఒక్కొక్క రోజు సమయం కేటాయించి వైద్య పరీక్షలు నిర్వహించడం కోసం కంటి పరీక్షలను ఆయా కేంద్రాలలో ప్రజలు పరీక్షించుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సర్వని సరోజ, జడ్పీ కో ఆప్షన్ సయ్యద్ యూసుఫ్, ఎంపీటీసీలు వాణి, హనుమంతు, రమాబాయి, సర్పంచులు నాయకోటి సుప్రజా భాస్కర్, లచ్చ గౌడ్, గౌతమ్, కవిత అశోక్, సీత శేఖర్ రెడ్డి, స్రవంతి సర్దార్, బులి భాయ్, సాయిలు, యాదయ్య ఆయా గ్రామాల సర్పంచులు అధికారులు ఎంపీడీవో లక్ష్మి , రాంప్రసాద్ , వైద్య సిబ్బంది ఉన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ మంజూరులో అధికారుల నిర్లక్ష్యం

- చిన్నచిత్తకుంట రైతుల ఆవేదన

నవతెలంగాణ నర్సాపూర్



ట్రాన్స్ఫార్మర్‌ను మంజూరు చేయడంలో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని నర్సాపూర్ మండల పరిధిలోని చిన్న చింతకుంట గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎఈ తీరు పట్ల గురువారం నర్సాపూర్ పట్టణంలోని విద్యుత్ శాఖ ఏడి కార్యాలయంలో ఏడి భాస్కర్ రెడ్డికి రైతులు ఫిర్యాదు చేశారు, ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ మంజూరు కోసం డీడీ కట్టినప్పటికీ మంజూరు చేయడంలో స్థానిక ఏఈ నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. ట్రాన్స్ఫార్మర్ కోసం విద్యుత్ కార్యాలయానికి వచ్చి ఏఈని అడిగితే రేపు మాపు అంటూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్ఫార్మర్ లేకపోవడంతో నాట్లు వేయలేకపోతున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్లను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే సబ్ స్టేషన్ ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. దీంతో ఏడి భాస్కర్ రెడ్డి రైతుల వద్దకు వచ్చి 24 గంటలో ట్రాన్స్ఫార్మర్‌ను మంజూరు చేసి బిగిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. దీంతో రైతులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో రైతులు పోచయ్య, మల్లయ్య, సత్తయ్య,షేకులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-నర్సాపూర్



విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని నర్సాపూర్ ఎస్సై గంగరాజు అన్నారు, గురువారం జాతీయ యువజన దినోత్సవం, సంక్రాంతి పండగ సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్సై గంగరాజు ముఖ్యఅతిథిగా హాజరై పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై గంగరాజు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, ఎస్ఎఫ్ఐ నర్సాపూర్ డివిజన్ అధ్యక్షులు బైల్పాటి శ్రీకాంత్, నాయకులు రవితేజ, వెంకట్, సందీప్, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ 4
సిద్దిపేట
శుక్రవారం 13 జనవరి 2023



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు అప్పాల ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-మర్కుక్

విద్యార్థులకు మెను ప్రకారం మద్యాహ్న భోజనాన్ని అందించాలని వర్ధరాజ్ పూర్ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు అప్పాల ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వర్ధరాజ్ పూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో మద్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మద్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందజేస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మద్యాహ్న బోజన కార్మికులకు సలహాలు, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఇబ్రాహీం, వెంకటేష్, కనకరాజు తదితరులున్నారు.

అంధత్వ నివారణకు ప్రభుత్వం కృషి





నవతెలంగాణ-మర్కుక్

అంధత్వ నివారణ తెలంగాణగా ప్రభుత్వం సీఎం కేసీఆర్ నేతృత్వంలో కృషి చేస్తుందని మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, వైద్యాధికారి డా.,శ్రీనివాస్ అన్నారు.గురువారం మండల కేంద్రమైన మర్కుక్ ప్రభుత్వ ఆసుపత్రిలో మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ అధ్యక్షతన కంటి వెలుగు కార్యక్రమంలో పై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డా.శశిశ్రీ, డా.ఆశాజ్యోతి, సర్పంచులు చాడ ప్రసన్న సుధాకర్ రెడ్డి, ఉప్పరి అరుణ నర్సింలు, అప్తామాలిస్ట్ వికాస్, డీఈవో గణేష్, ఎఎన్ఎమ్ లు, ఆశావర్కర్లు తదితరులున్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల అందజేత



నవతెలంగాణ-వర్గల్

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండకంలోని తునికి ఖల్సా గ్రామంలోని శివాలయం నుంచి ఉన్నత పాఠశాల వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు వివేకానంద యూత్ ఐకాన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పురుషోత్తం పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను అందజేయగా అదే గ్రామానికి చెందిన రామ్ లక్ష్మణ్ సహోదరులు పారిశుద్ధ్య కార్మికులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంధ్యజాని, సాయిబాబా, ఎంపీటీసీ జనార్ధన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బడి బయట సర్వే



నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రమైన నంగునూరు వడ్డెర కాలనీలో బడి బయట పిల్లల గుర్తింపు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎనగందుల మనీష్ కుమార్ మాట్లాడుతూ బడికి రాకుండా మీ కాలనీలో, గ్రామంలో పిల్లలు ఎవరు ఉన్నా బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం అక్షరాస్యత పెంచాలని ఉద్దేశంతో ప్రతి విద్యార్థి చదువుకోవాలని సర్వేను నిర్వహించారు.ప్రతి ఒక్క తల్లి, తండ్రి తమ పిల్లలకు విద్యభ్యాసం నేర్పించి సమాజంలో మంచి పౌరులను తయారు చేయాలని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీ పెంటయ్య, ఉపాధ్యాయులు శనిగరం కనకయ్య, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు డెమో విజయవంతం



నవతెలంగాణ-గజ్వేల్

కంటి వెలుగు డెమో కార్యక్రమం విజయవంతమైనట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ విద్యాధర్ అన్నారు. గురువారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో కంటి వెలుగు డెమో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ జనవరి 18 నుంచి ప్రారంభం కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయడానికి ముందుగా డెమో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో 20 వార్డులో ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో తీసుకుపోతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు బొగ్గుల చందు, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్, రహీముద్దీన్, భాగ్యదుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంధత్వాన్ని రూపుమాపేందుకు కృషి చేయాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటివెలుగు పథకంపై గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో ఏఎంఎంలు, ఆశావర్కర్లలతో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జడ్పీటీసీ వంగ మల్లేశం, రైతుబంధు మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. దృష్టి లోపం ఉన్న ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. అవసరమైన వారికి కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ కూడా చేస్తారన్నారు. పజా ప్రతినిధులు అధికారులను సమన్వయం చేసుకొని ప్రతి ఒక్కరు సమిష్టిగా భాగస్వామ్యం గా కంటివెలుగు కార్యక్రమం విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మచ్చేంద్ర, ఏపీఎం సురేందర్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్ రెడ్డి, మెడికెల్ ఆఫీసర్ జయప్రద, బీఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్, నిజామోద్దీన్, శ్రీను, బాలయ్య, ఆశావర్కర్లు, పాల్గొన్నారు.

మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మల్లుపల్లి గ్రామంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను గ్రామ సర్పంచ్ సిద్ధి భారతి భూపతి గౌడ్ పరామర్శించారు. గురువారం మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన మచ్చ రాజయ్య, కలాలి బాలయ్య కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 కేజీల బియ్యం మరొకరికి రూ. 3 వేలను ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మృతుల కుటుంబాలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పాలమాకుల చంద్రం, ఉపాధ్యక్షుడు రాజు, వార్డ్ మెంబర్ కలాల్ నర్సింలు, సీనియర్ నాయకులు రుద్రారం మల్లేశం, గణపురం రామురెడ్డి, సిద్ధి పరుశరాములు పాల్గొన్నారు.

మహిళల హక్కుల సాధనకు సీపీఐ పోరాటం



నవతెలంగాణ-చేర్యాల

మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ అలుపెరుగని పోరాటం చేస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. గురువారం పార్టీ సిద్ధాంతాలు, పోరాటాలకు ఆకర్షితులై చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన పొన్నబోయిన మమత, పొన్నబోయిన సిద్ధవ్వ, చింతల లక్ష్మీ తో పాటు పలువురు సిపిఐ పార్టీలో చేరగా వారికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారం లైంగిక దాడులు, మహిళల సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాడుతుందన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం ప్రజా సమస్యల సాధనే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, పట్టణ కార్యదర్శి ఉడుగుల శ్రీనివాస్, డివిజన్ నాయకులు వలబోజు నర్సింహా చారి, మనేపల్లి కిష్టయ్య, సిద్ధిరాం భద్రయ్య, ఎండీ.దావూద్ మియా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం



నవతెలంగాణ-సిద్ధిపేట

స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఐక్యూ ఏసీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీతారాములు మాట్లాడుతూ ఏ దేశ భవిష్యత్తు అయినా యువతపైనే ఆధారపడుతుందన్నారు. భారత దేశంలో యువత ఎక్కువగా ఉన్నందున అభివృద్ధి వైపు దూసుకెళ్లే అవకాశం ఉందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ సంధ్య, కోఆర్డినేటర్ డాక్టర్ స్రవంతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సామా సువర్ణాదేవి, అధ్యాపకులు హరిప్రసాద్, జ్యోతి, రవికుమార్ తదితరులు స్వామి వివేకానంద సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన సిహెచ్ వరలక్ష్మికి బహుమతి ప్రధానం చేశారు.

ఘనంగా వివేకానందస్వామి జయంతి







నవతెలంగాణ-నంగునూరు

స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా గురువారం నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో యూత్, ప్రభుత్వ పాఠశాలల్లో అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ నేటి యువతకు స్ఫూర్తి వివేకానందుడన్నారు. విద్యార్థులు అయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, అర్ట్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి.రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, వివేకానంద యూత్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

ప్రభుత్వ పాఠశాలలు ప్రవేటు పాఠశాలకు దీటుగా పనిచేసున్నాయని మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివేకానంద స్వామి జయంతి సందర్భంగా యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం సీఎం కేసీఆర్ నాయకత్వంలో మన ఊరు మనబడి కింద అన్ని సదుపాయాలను కల్పిస్తున్నారని తెలిపారు. మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, ప్రాథమిక పాఠశాలకు మన ఊరు మనబడి కింద దాదాపుగా రూ.25 లక్షలు మంజూరయ్యాయని, పనులు ప్రారంభించామన్నారు. అనంతరం మర్కుక్ పాఠశాల ఉపాధ్యాయులు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మైత్రి సెక్రటరీ లయన్ ఎం రమణ రావు, వైస్ ప్రెసిడెంట్ లయన్ శ్రీనివాస్ రావులు మాట్లాడుతూ సర్పంచ్ కోరిక మేరకు ప్రాథమిక పాఠశాలకు మైక్‌సెట్‌ను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.కృష్ణమూర్తి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణీ, ఉపాధ్యాయులు మంజుల, కవిత, శకుంతల, గీత, పాఠశాల విద్యార్థులు, తదితరులున్నారు.

నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ సకల మతాలకు తల్లి అయిన సనాతన ధర్మం గొప్పదన్నారు. ప్రపంచ దేశాలకు సహన భావాన్ని చాటిన ఘనత వారికే దక్కిందన్నారు. సర్వమత సహనాన్నే కాకుండా, అన్ని మతాలు సత్యమైనవేనని, అన్ని మతాలు, దేశాల నుంచి బాధితులుగా శరణుకోరి వచ్చిన వారికి ఆశ్రయం ఇచ్చిన దేశం భారతదేశం అని చాటి చెప్పిన మహనీయులని కొనియాడారు. ఆయన బోధనలు, సందేశాలు యువతను సన్మార్గంలో నడిపించాయన్నారు. అందుకే ఆయన యూత్ ఐకాన్‌గా నిలిచారన్నారు. దేశానికి యువతే పట్టుకొమ్మలని, వారు సంకల్ప బలంతో ఏదైనా సాధించగలరని స్వామి వివేకానంద ఎన్నో ప్రసంగాలు చేశారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ నవాజ్ మీరా, మార్కెట్ సూపర్వైజర్ మహిపాల్, డైరెక్టర్లు రూబెన్, ప్రవీణ్, భారస నాయకులు సాయిరెడ్డి, రమేష్ గౌడ్ శ్రీనివాస్, మరియు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూర్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను బీజేవైఎం జిల్లా కార్యదర్శి సోగ్గాల మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు అరుట్ల దశమంత రెడ్డి పాల్గొని మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షుడు నాలుసాని భాస్కర్ రెడ్డి, బీజేపీ నాయకులుపాల్గొన్నారు

నవతెలంగాణ-సిద్ధిపేట

స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క యువకుడు మంచి మార్గంలో నడవాలని ఫ్రెండ్లీ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంభాల పద్మా రెడ్డి, ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్, కోశాధికారి చుక్క చంద్రం అన్నారు. గురువారం ఫ్రెండ్లీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి 160వ జయంతి సందర్భంగా మాజీ అధ్యక్షులు మెరుగు యాదగిరి గౌడ్‌తో కలిసి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పుల్లూరు రమేష్ గౌడ్, విద్యాసాగర్, ఆంజనేయులు గౌడ్, భాస్కర్ గౌడ్, రామచంద్ర రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ములుగు

ప్రతి సంవత్సరం స్వామి వివేకానంద జయంతి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు పాక్స్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని తునికి బొల్లారం గ్రామంలో స్వామి వివేకానంద 160వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినట్లు ఆయన తెలిపారు . స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. స్వామి వివేకానంద చేసిన సేవలను కొనియాడారు. స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి , గ్రామస్తులు పాల్గొన్నారు.







ముందస్తుగా సంక్రాంతి పండుగ సంబరాలు







నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని పలుగుగడ్డ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గురువారం పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు స్థానిక గ్రామ యువకుడు రామచంద్రం తన సొంత ఖర్చులతో బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రామచంద్రం మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు మంచి బోధన అందిస్తున్నారని ఉపాధ్యాయులను కొనియాడారు. విద్యార్థుల కు సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపారు. అనంతరం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సాంప్రదాయ పండుగలను మరవకుండా నిర్వహించుకోవడం పట్ల విద్యార్థులను అభినందించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నర్సింలు, రాజేందర్, ఉపాధ్యాయురాలు జాన్సీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నంగునూరు మండలం నర్మెట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులను వేసి గాలిపటాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్లాటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు భోజు సీతారాములు, గడీల శ్రీకాంత్, పద్మ, శారద, బిక్షపతి తదితరులు పాల్గొనగా, ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులను అందించారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం ముగ్గుల సందడి ప్రారంభమైంది. సంక్రాంతి సంబరాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రధాన ఉపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ తెలిపారు. ప్రాథమిక పాఠశాల ప్రజ్ఞాపూర్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. విద్యార్థుల సమక్షంలో పతంగులను ఎగురవేసి, అమ్మాయిలతో సంక్రాంతి ముగ్గులను వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమలత, బాలస్వామి పాల్గొన్నారు. రంగోలి పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధి ముట్రాజ్ పల్లి 5, 17 వార్డుల్లో ప్రభుత్వ పాఠశాల పిల్లలకు దేవులపల్లి మనోహర్ యాదవ్, శివకుమార్‌లు ముగ్గుల, పతంగుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ బాలురు, బాలికలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు రజింత, ఉపాధ్యాయలు శ్రీనివాస్, యువజన నాయకులు శ్రీధర్, శేఖర్, మహిపాల్ యాదవ్, ఆనంద్, పాలొగొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గురువారం భోగి మంటలు, సంక్రాంతి పండగ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కే. వర్గీస్, పాఠశాల డైరెక్టర్ పబ్బోజు సత్యనారాయణ, ఉపాధ్యాయులు మోజెస్, నాగరాజు, అజయ్, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- ఎంపీటీసి ఫోరం మండలాద్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్



నవతెలంగాణ-మర్కుక్

పాఠశాల మౌలిక సదుపాయాల కల్పన కోసం తమ వంతు కృషి చేస్తున్నామని దామరకుంట ఎంపీటీసి, ఎంపీటీసిల ఫోరం మర్కుక్ మండలాద్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కర్కపట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో మద్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నరా..లేదా..అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.కర్కపట్ల పాఠశాల మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.,లక్ష 50 వేలు తమ నిధుల నుంచి మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామంలోని అంతర్గత మురికి కాలువల నిర్మాణానికి రూ.1.79 లక్షలు, దామరకుంట ప్రాథమిక పాఠశాలకు రూ.,1.59 లక్షలు,కాశిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలకు లక్ష 50 వేలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పాఠశాలలలో తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టి బోధన అభ్యసన, బోదనోప కారణాలతో విద్య బోధన జరుగుతుందన్నారు.మన ఊరు మన బడి కార్యక్రమ ద్వారా కార్పొరేట్ పాఠశాలలను తలదన్నే విధంగా ప్రభుత్వ పాఠశాలలు ముందుకు సాగుతున్నాయన్నారు. తమ పరిధిలోని గ్రామాలను దశల వారిగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కర్కపట్ల సర్పంచ్ గాజే నర్సింలు, ఉపాధ్యాయులు స్వప్న,ప్రకాష్ రావు, మదు, నాయకులు ఐలేని, రాజు, గణేష్, సంతోష్ తదితరులున్నారు.

దేశ పురోభివృద్ధిలో యువత పాత్ర కీలకం



నవతెలంగాణ-బెజ్జంకి

దేశ పురోభివృద్ధిలో యువతపాత్ర కీలకమైందని ఎంపీడీఓ దమ్మని రాము, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి ఎంపీపీ నిర్మల, ఎంపీడీఓ రాము, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, స్థానిక యువజన సంఘం నాయకులు పూలమాలలు వేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రాజేశ్వర్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామి వివేకానంద చిత్రపటానికి అధికారులు, బోధన సిబ్బంది పూలమాలలు వేసి స్మరించుకున్నారు. విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

18 నుంచి రెండో విడత కంటి వెలుగు

- మెదక్ ఎమ్మెల్సీ డా.యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

బీద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు పథకంతో కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి కంటి అద్దాలు, మందులను ఇవ్వడం జరుగుతుందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రెండవ విడత కంటి వెలుగును ఈ నెల 18వ తేదీ నుంచి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో కోటమైసమ్మ గుడి దగ్గర గల సాకలి ఐలమ్మ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తామన్నారు. ప్రజలందరు తప్పకుండ సద్వినియొగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షులు మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ అధ్యక్షులు ఉడేం కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, వైస్ చైర్మన్ జకీయుద్దీన్, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు బొగ్గుల చందు గోపాల్ రెడ్డి, రహీం, బాలమణి శ్రీనివాస్ రెడ్డి,, ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, అత్తిలి శ్రీనివాస్, కో ఆప్షన్ మెంబర్లు గంగిశెట్టి రాజు, ఇస్మాయిల్, నంగునూరి సత్యనారాయణ, ఆత్మ కమిటి డైరెక్టర్ చీలసాగర్ ప్రవీణ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, వార్డు అధ్యక్షులు బాకీ స్వామి, టౌన్ సోషల్ మీడియా అధ్యక్షులు కరీమ్, 20వ వార్డు అధ్యక్షులు శ్రీనివాస్ ,మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.


మహనీయుని స్ఫూర్తి దేశానికి ఆదర్శం



నవతెలంగాణ- దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని యువజన సంఘం నాయకుడు, స్థానిక సర్పంచ్ ముత్యం గారి యాదగిరి ఆధ్వర్యంలో గురువారం 160వ స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని పులిమామిడి కిస్టాపూర్‌లో జరిగిన ఈ వేడుకల్లో తాజా మాజీ సర్పంచ్ నాయిని రాజగోపాల్ మాట్లాడుతూ స్వామి వివేకానంద మన భారత దేశం యొక్క సంస్కృతి సంప్రదాయాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. నిరంతరం వెలిగే సూర్యుడిని చూసి చీకటి భయపడుతుందన్నారు. కావున యావత్ యువ లోకానికి స్ఫూర్తి నింపిన గొప్ప మేధావి స్వామి వివేకానంద అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి మెరుగు యాదగిరి, తాజా మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, మాదంశెట్టి ఆనంద్, బొట్కు మల్లేశం, ఆంజనేయులు, కనక రాములు, నర్సింలు, వేణు ప్రభు, పోచయ్య, రాజు, శేఖర్, మహేష్,కిష్టంరాజు, శివ, అరుణ్, నరేష్, వీరేష్, స్వామి, సుందర్, ఉమ్మడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
5
సంగారెడ్డి
శుక్రవారం 13 జనవరి 2023



అల్మాయిపేట చెరువులకు సింగూరు నీళ్లు

నవతెలంగాణ-జోగిపేట

అందోలు మండల పరిధిలోని అల్మాయిపేట గ్రామ చెరువులకు సింగూరు నీళ్లు వచ్చి చేరుతున్నాయి. గత 30 ఏళ్లుగా నీటికి నోచుకొని చెరువులను సింగూర్ నీటితో నింపుతు న్నారు. పూడుకపోయిన కాలువలను అల్మాయిపేట సర్పంచ్ బాలమణి రవిశంకర్ తన స్వంత డబ్బులతో తవ్వించారు. సుమారుగా 2 కిలోమీటర్ల మేరకు కాలువను జేసీబీ సహా యంతో గత మూడు రోజులుగా తీయించడంతో, సింగూర్ డి7 కాలువ ద్వారా నీరు గ్రామంలోని కుడి చెరువు, దేవుని చెరువు, బైట కుంటల్లోకి వచ్చి చేరుకుంటుంది. చెరువుల కింద 300 ఎకరాల వరకు ఆయకట్టు ఉంటుందని ఇరిగేషన్ అధికారం తెలిపారు. దీంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. గురువారం అందోల్ ఎంపీపీ బాలయ్య, టీఆర్ఎస్ నాయకులతో కలిసి కాలువ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

నవతెలంగాణ-సంగారెడ్డి

సంక్రాంతి పండుగ పురస్కరించుకొని గణేష్ నగర్‌లో సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం వద్ద పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరమ్ మల్లేశం హాజరై మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలందరూ తమ మేదస్సుతో చక్కటి ముగ్గులు వేస్తారన్నారు. మహిళలందరూ భవిష్యత్తులో ప్రతీ రంగంలో రాణించాలని మహిళలందరికీ పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు అడ్వకేట్ లక్ష్మి, ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరూ ముగ్గులు పరిశీలించి మొదటి బహుమతి అర్చన శైలు, రెండో బహుమతి సుమిత్ర, మూడో బహు మతి వసంతలకు అందించారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.మాణిక్యం జిల్లా కమిటీ సభ్యులు యాదవరెడ్డి బస్తీ మహిళలు అర్చనశైలు, సుమిత్ర, వసంత, సుజాత, మమత, ప్రభావతి, కల్పన, భార్గవి, శిరీష, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.





ప్లేట్లు, గ్లాసులు, నీటి సీసాలు, పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బోడిశేట్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో స్థానిక ప్రధానోపాధ్యాయురాలు రాణి విద్యార్థులకు తనసొంత డబ్బులతో ప్లేట్లు, గ్లాసులు, నీటి సీసాలు, పలకలు, ఇతర రాతపుస్తకాలను పంపిణీ చేశారు. చదువుకునే విద్యార్థులకు ప్రోత్సాహం కలిగిస్తే మరింత శ్రద్ధతో చదువుకుంటారన్నారు.



సంక్రాంతి సందర్భంగా వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని లక్ష్మీనగర్‌కాలనీలో కౌన్సిలర్ సంతోష లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వాలీబాల్ మరియు కబడ్డీ టోర్నమెంట్‌ను నిర్వ హించారు. కాగా ఫైనల్స్‌లో ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు, అమీన్‌పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.యూత్ కాంగ్రెస్ సభ్యుడు ఇమ్రాన్, ఎన్ఎస్‌యూఐ ప్రెసిడెంట్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణలో ఇంత నిరక్ష్యమా?



నవతెలంగాణ-పటాన్‌చెరు


పారిశుద్ధ్య నిర్వహణలో రుద్రారం పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు ఆరోపించారు. మండలంలోని రుద్రారం గ్రామంలో చెత్త వేసే డంపింగ్ యార్డును తోషిబా పరిశ్రమ పక్కన నిర్మించామన్నారు. అయితే అందుకు విరుద్ధంగా గ్రామంలోని సర్వే నెంబర్ 578 పక్కన ఈద్గా వద్ద చెత్తను కుప్పలు, కుప్పలుగా వేయడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బంద ులు ఎదుర్కొంటు, అనారోగ్యాలకు గురి అవుతున్నారని వాపోయారు. 3నెలలు గడుస్తున్నా చెత్తను అక్కడి నుండి తొలగించడం లేదన్నారు. పొడి,తడి చెత్తను వేరు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ డంపింగ్ యార్డును ఎందుకు ఉపయోగి ంచడం లేదని ప్రశ్నించారు. పారిశుద్ధ్య నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు పారిశుధ్య నిర్వహణపై దృష్టి పెట్టి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



సిద్ధారెడ్డి కుటుంబానికి చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-కంగ్టి

కంగ్టి ఏపిజీబీవీ బ్యాంక్‌లో పార్ట్ టైం ఎంప్లాయిగా పనిచేస్తున్న కొల్లె సిద్ధారెడ్డి తమ్ముడు నవీన్‌రెడ్డి అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. ఈ విషయం తెల్సుకుని డీసీసీ ప్రధానకార్యదర్శి పట్లోళ చంద్రశేఖర్‌రెడ్డి కంగ్టిలోని సిద్ధారెడ్డి ఇంటికి గురువారం వెళ్లి పరామర్శించారు. వారికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. స్థానిక నాయకులు మహితినాయక్, సర్దార్, శ్రీనివాస్ రెడ్డి, కాశె రాజు, తొంట విస్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



సమయపాలన పాటించని అధికారులు

నవతెలంగాణ-మునిపల్లి

మండల కేంద్రమైన మునిపల్లిలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. ఉదయం 12 దాటినా ప్రజలకు అక్కడ ఖాళీ కుర్చీలే దర్శనం ఇస్తున్నాయి. ఎంతో దూరం నుండి వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం 12 గంటలకు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లగా అక్కడ ఏ ఒక్క సిబ్బంది, అధికారి అందుబాటులో లేకపోవడం గమనార్హం. మునిపల్లి మండల తహసీల్దార్ సైతం ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని విద్యార్థులకు,ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందడం లేదని పలువురు ప్రజా ప్రతినిధులు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి సమయపాలన పాటించాలని పలువురు కోరుతున్నారు.

హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో నాణ్యమైన ఇంధనం



నవ తెలంగాణ-మిరుదొడ్డి

హెచ్‌పీ పెట్రోల్ బంకులో నాణ్యమైన ఇంధనం లభిస్తుందని హెచ్‌పీ పెట్రోల్ బంక్ సేల్స్‌మెన్ బలరాం శ్యామ్ అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్ బంకును గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం వాహనదారులకు హెచ్‌పీ ఇంధనం పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పెట్రోల్ బంక్ నిర్వాహకులు కమలాకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు విజయవంతానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

- ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- కలెక్టర్‌లతో జూమ్ మీటింగ్

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందస్తు అన్ని ఏర్పాటు పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. గురువారం మంత్రి వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో కలిసి కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్ రాజర్షి షా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎలాంటి పొరపాటు జరగకుండా, అధికారులు అప్రమత్తంగా ఉంటూ కార్యక్రమాన్ని వందశాతం విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న వైద్య బృందాలు సమీప పట్టణాలు, మండల హెడ్ క్వార్టర్‌లో నైట్ హాల్ట్ చేసేలా కలెక్టర్‌లు చర్యలు తీసుకోవాలన్నారు. కంటి వెలుగు క్యాంపులలో పంచాయతీ కార్యదర్శులను, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆర్.పి లు, విఓఏలను భాగస్వామ్యం చేయాలని, క్యాంపు నిర్వహణ



ముందస్తు సమాచారం ప్రజలకు తెలియజే యా లని మంత్రి ఆదేశించారు. జిల్లాలో క్యాంపుల నిర్వహణకు స్థానిక సంస్థల అధికారులకు విధులు నిర్దేశిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, జిల్లాలో ఉన్న కంటి వెలుగు బృందాలతో కలెక్టర్ ఎప్పటి కప్పుడు మాట్లాడాలని మంత్రి సూచించారు.

జూమ్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ.. జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లాలో 69 బృందాల ద్వారా కంటి వెలుగు క్యాంపులను నిర్వహిస్తున్నామని, అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉందని, జిల్లాకు ఇప్పటి వరకు 64,900 రీడింగ్ గ్లాసెస్ వచ్చాయని, ట్యాబులను సాఫ్ట్‌వేర్‌తో సిద్ధం చేశామని, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మైక్రో ప్లాన్ అందరికీ షేర్ చేసామని, జిల్లా వ్యాప్తంగా మొత్తం 854 క్యాంపులను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. జిల్లా, మండల, నియోజకవర్గ స్థాయిలో ఓరియంటేషన్ పూర్తయిందని, పంచాయతీ స్థాయిలో సర్పంచులకు, వార్డు మెంబర్లకు, మున్సిపల్‌లో కార్పొరేట ర్లకు ఈరోజు నుంచి ఓరియంటేషన్ ప్రారంభమైందని తెలిపారు. కంటి వెలుగు బృందాలకు కూడా పీహెచ్‌సీలో శిక్షణ పూర్తి చేశామని, కార్యక్రమం వేదికలకు సంబంధించి ఉత్తర్వులు ఇచ్చామన్నారు. జిల్లాలో ఉన్న రేషన్ షాపుల వద్ద కంటి వెలుగు శిబిరాల సమాచారం తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నామని, పట్టణాలలో ముఖ్యమైన కూడళ్లలో హోర్డింగులు ఏర్పాటు చేస్తు న్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న ఎంపీఓ, ఎంపీడీఓలు, తహసీల్దార్‌లు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ప్రతి రోజూ వారి పరిధిలో గల క్యాంపులను తనిఖీ చేయాలని, జిల్లా స్థాయిలో డిఎంహెచ్ఓ, ఇతర ప్రోగ్రాం అధికారులు విస్తృతంగా పర్యటిస్తూ తనిఖీ చేసేలా ఆదేశించామన్నారు.

ప్రసవాలలో రాష్ట్రంలో సంగారెడ్డి టాప్.. మంత్రి

ప్రభుత్వ ఆసుపత్రులలో 86 శాతం ప్రసవాలను చేసి సంగారెడ్డి జిల్లా రాష్ట్రంలోనే టాప్ లో నిలిచిందని, అందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, హెల్త్ టీం అందరిని మంత్రి అభినందించారు. అదే స్ఫూర్తితో వంద శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా చొరవ చూపాలన్నారు. జూమ్ కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి అదనపు కలెక్టర్ రాజర్షి షా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రిదేవి, డీపీఓ సురేష్ మోహన్, వైద్యులు పాల్గొన్నారు.

రేపు, ఎల్లుండి రంగనాథస్వామి కల్యాణం

నవ తెలంగాణ-దుబ్బాక



దుబ్బాక (అక్బర్ పేట-భూంపల్లి మండల) పరిధిలోని రామేశ్వరంపల్లిలో వెలసిన ప్రసిద్ధ హరిహర క్షేత్రమైన కూడవెల్లి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 13, 14 తేదీల్లో గోదాదేవి -రంగనాథ స్వామి కల్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి ఆలయ అర్చకులు శేష భట్టార్ శ్రీనివాసచార్య తెలిపారు. శుక్రవారం అంకురార్పణ, పుణ్యాహవచనం, కలశస్థాపన, గణపతి పూజ, అగ్ని ప్రతిష్ఠ, హెూమం, మంగళ శాసనాలు, తీర్థ ప్రసాద వితరణ, శనివారం గణపతి పూజ, హెూమం, సుదర్శన హెూమం, మహాపూర్ణాహుతి, ధ్వజబలి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు. అనంతరం గోదా-రంగనాథ స్వామి కల్యాణం, సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహిస్తామన్నారు.

రైతులను ఆదుకోవడంలో పుల్కల్ సహకార సంఘం భేష్



నవతెలంగాణ-పుల్కల్

రైతులను ఆదుకోవడంలో పుల్కల్ సహకార సంఘం జిల్లా స్థాయిలోనే మొదటి స్థానంలో ఉండడం హర్షించదగ్గ విషయమని జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి అన్నారు. గురువారంపుల్కల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సహకార సంఘం గోడౌన్‌ను ఆమె ప్రత్యేకంగా హాజరై ప్రారంభించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు నాబార్డ్ నిధుల కింద రూ.40 లక్షలతో నిర్మించిన గోడౌన్ రైతులకు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. అంతేకాకుండా పుల్కల్ సహకార సంఘం చైర్మెన్ అనంతరావు కులకర్ణి రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి.. వారికి కావలసిన ఎరువులు మందులు విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నారన్నారు. వ్యవసాయ రుణాల్లో ఈ సహకార సంఘం జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉన్నద న్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులను ప్రభు త్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలన్నారు. ఈ పుల్కల్ సహకార సంఘాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతీ ఒక్క సహకార సంఘం ఇలాగే గోదాములను నిర్మించి రైతులను ఆదుకోవాలన్నారు. అనంతరావు కులకర్ణికి ప్రత్యేక అభినం దనలు తెలిపారు. పుల్కల్ పిఏసిఎస్ చైర్మన్ అనంతరావు కులకర్ణి, పుల్కల్ ఎంపీడీవో మధులత, ఎంపీపీ చైతన్య విజయ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ శ్రావణ్ కుమార్, ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, చక్రియాల సర్పంచ్ కిష్టారెడ్డి, రైతు సమ న్వ య సమితి మండలాధ్యక్షులు నరసింహారెడ్డి, ఆత్మ కమిటీ మండలాధ్యక్షులు యాదగిరిరెడ్డి, పుల్కల్ పీఏసీఎస్ సీఈవో నాగయ్య, డైరెక్టర్లు మహేష్, బాబు, కోపిల కిష్టయ్య, కార్య దర్శి ధనలక్ష్మి, సహకార సంఘం డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

నవతెలంగాణ-ఝరాసంగం

ప్రభుత్వ సంక్షేమ పథకాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం దేశానికి ఆదర్శమని, ఉచిత విద్యుత్తు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు లాంటి పథకాలు ఎక్కడ కూడా అములు చేయడం లేదని.. కాబట్టి ఈ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో 105 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఇంకా దాదాపు 150 వరకు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆడపడుచుల తల్లి దండ్రులకు భరోసానిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పెళ్లి కానుకగా చెక్కులు అందించడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అన్ని వర్గాల వారికి చేరేలా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని కొనియాడారు. సిసి రోడ్ల, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి ఇప్పటికే ప్రతి పంచాయతీకి రూ.20 లక్షల చొప్పున నిధులు కేటాయించి శంకుస్థాపన సైతం చేయడం జరిగిందన్నారు.



ఈనెల 18 నుంచి ప్రారంభమయ్యే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, ఎంపీటీసీలు, రజిని ప్రియ, విజేందర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, కేతకి ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశం, సర్పంచులు అమ ర్జిత్, పరమేశ్వర్ పాటిల్, చిన్న సంగయ్య, తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ రాజిరెడ్డి, ఆర్ఐ రామారావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా గురికాకుండా కాపాడాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

సదాశివపేట పట్టణంలో ఉన్న వివిధ కులస్తుల స్మశాన వాటిక స్థలాలను కబ్జా చేస్తున్న వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని వివిధ కులసంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి.. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్మశానవాటికకు పోకుండా అడ్డంగా పహరీ గోడ కట్టిన వారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉభ చెరువు భూమి, శిఖం భూమిని కబ్జాకు గురికాకుండా చూడాలన్నారు. కురుమ గొల్ల, చాకలి ముదిరాజ్, హరిజనులకు చెందిన వారిని ఎన్నో ఏండ్ల ఉభ చెరువు అలుగు పక్కనే బొందలు పెడుతున్నారన్నారు. అయితే ప్రస్తుతం ఈ భూమిని కొందరు అక్రమార్కులు కబ్జా చేయడానికి చూస్తున్నార్నారు. అయినప్పటికీ ఇరిగేషన్ అధికారులు, తహసీల్దార్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. కుల సంఘాల నాయకులు పెంటయ్య, విజయకుమార్, వినయ్, గోపాల్, రాములు, పెద్దగొల్ల రాజు, శివరాజ్, కొత్త గొల్ల రాజు, తది తరులు పాల్గొన్నారు. వీరికి మద్దతుగా సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ మద్దతు ప్రకటించారు.



విద్యుత్ కోతలతో స్తంభిస్తున్న రిజిస్ట్రేషన్లు

నవతెలంగాణ-వట్‌పల్లి

వేసవి కాలము ప్రారంభం కాకముందే విద్యుత్ కోతలు ఇటు రైతులను, అటు అధికారులను అయోమయానికి గురిచేస్తున్నాయి. వారం రోజులుగా పొద్దుతిరుగుడు, జొన్న వేరుశనగ పంటల తడులకు మోటార్‌లను వినియోగిస్తుండడంతో.. ట్రాన్స్ఫారంలపై అధిక భారం పడుతున్నది. మాటిమాటికి ఫేజ్ వైర్లు కట్ అవుతూ.. ఎగిరిపోతున్నాయి. దీంతో రెండు రోజుల క్రితం నుంచి విద్యుత్ సరఫరాలో సమయపాలన మార్చడంతో కరెంటు సరఫరాలో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయి. పగటిపూట ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉన్న సరఫరాను.. ఉదయం 9:30 నుండి సాయంత్రం 6 గంటల వరకు ఒక షిఫ్ట్, రెండో షిఫ్ట్ రాత్రి పది గంటల నుండి ఉదయం 6 గంటల వరకు త్రీఫేస్ సరఫరా కొనసాగిస్తున్నారు. మిగతా సమయంలో సింగల్ ఫేస్ సరపర అవుతుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గంట గంటకు విద్యుత్ నిలిచిపోతుండడంతో తహసీల్దార్ కార్యాలయంలో మీ సేవాలో, టీ సేవలో, జిరాక్స్ సెంటర్లలో విద్యుత్ సమస్యలు ఏర్పడి.. చాలా రిజిస్ట్రేషన్లు నిలిచిపోతు న్నాయి. తహసీల్దార్ కార్యాలయంలో విద్యుత్ లేకపోవడ ంతో మొబైల్ టార్చిలు వేసుకొని రికార్డులను చూడాల్సిన పరిస్థితి దాపురించింది. డిప్యూటీ తాసిల్దార్ కంప్యూటర్ ఆపరేటర్ సైతం మొబైల్ లైట్ లను వెలిగించుకొని ఫైల్స్‌ను పరిశీలిస్తున్నారు. ఈ సమస్యకు ఎప్పుడు పరిష్కారం కలుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ప్రజా సమస్యల వెతికితీతలో నవతెలంగాణ దిట్ట



నవతెలంగాణ-పుల్కల్

ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను ఎప్పటికప్పుడు వెతికితీసి సంబంధిత అధికారుల దృష్టికి తేవడంలో నవతెలంగాణ పత్రిక కీలక పాత్ర పోషిస్తున్నదని జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి అన్నారు. గురువారం పుల్కల్ మండల కేంద్రంలో గల సహకార సంఘంలో నవతెలంగాణ-2023 క్యాలెండర్‌ను ఆమె చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే పత్రిక నవ తెలంగాణ అన్నారు. ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రజల సమస్యలను ఎప్పటకప్పుడు అధికారుల దృష్టికి తేవడేమే కాకుండా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నదన్నారు. పుల్కల్ విలేకరికి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇకముందు కూడా ప్రజలకు ఎలాంటి కష్టాలు వచ్చినా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. పుల్కల్ ఎంపీడీవో మధులత, పుల్కల్ మండల అధ్యక్షురాలు చైతన్య విజయ భాస్కర్ రెడ్డి, పీఏసిఎస్ చైర్మెన్ అనంతరావు కులకర్ణి, పుల్కల్ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, చక్రియాల సర్పంచ్ కిష్టారెడ్డి, రైతు సమ న్వయ సమితి మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, స్టాఫర్ కృష్ణ, ఏడీవీటి ఇన్‌చార్జి శ్రీనివాస్, రిపోర్టర్ మహమ్మద్ సాదక్ అలీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గూడెం మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

అనునిత్యం అండగా నిలుస్తూ... తమ కష్ట నష్టాల్లో పాలుపంచుకుంటున్న పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలకు తమ కుటుంబం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం గూడెం మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు పటాన్‌చెరు నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది మంది అభిమానుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగాయి. గురువారం తెల్లవారుజామునే గూడెం మధు నివాసం చేరుకున్న అభిమానులు శాలువాలు కప్పి పుష్పగుచాలు అందిస్తూ తమ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పటాన్‌చెరు పట్టణంలోని చైతన్య నగర్‌లో గల మహదేవుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. అనంతరం మార్కెట్ రోడ్‌లో గల దర్గా, శాంతినగర్ అయ్యప్ప స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌కు భారీ ర్యాలీగా చేరుకొని, జన్మదిన వేడుకలు నిర్వహించారు. శాంతినగర్ లో పార్టీ నాయకులు షకీల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ప్రముఖ గాయకుడు గద్దర్ నరసింహ, గూడెం మధు జన్మదినం పురస్కరించుకొని పాడిన ప్రత్యేక గీతాన్ని ఈ సందర్భంగా విడుదల చేశారు. నియోజకవర్గంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు.

గీతమ్‌లో ఘనంగా మకర సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం మకర సంక్రాంతి ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా ప్రత్యేక మధ్యాహ్న విందును ఏర్పాటు చేశారు. మకర సంక్రాంతి దేశ వ్యాప్తంగా పలు పేర్లు, సంప్రదా యాలతో జరుపుకునే పంటల పండుగ. ఈ వేడుకలకు ప్రాంగణ ంలోని గీతం కేఫ్ వేదికగా నిలిచింది. రకరకాల ఆకృతులలో తీర్చిదిద్దిన రంగవల్లులు, రంగు రంగుల మృ ణ్మయ పాత్రలు, చెరకు గడలు, చెరకు రసం తీసే బండి, ఎద్దుల బండి ఈ వేడు కలను మరింత ఉత్సాహ భరితం చేశాయి. వర్ణశోభితమైన సంప్రదాయ దుస్తులలో వచ్చిన అధ్యాపకులు, సిబ్బందితో ప్రాంగణమంతా సందడిగా మారింది. ముగ్గులు, గాలిపటాల పోటీలు, పొంగలి చేయడం వంటివి అందరినీ ఆకట్టుకున్నాయి. అందరిలో ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. వాటన్నింటినీ నిక్షిప్తంగా చేసుకునేలా ప్రతి ఒక్కరూ సెల్ఫీలు దిగడం, బృందాలు ఫోటోలు కనువిందు చేశాయి. శ్రవణభరితంగా సాగుతున్న మంగళ వాయిద్యం విందును మరింత పసందుగా మార్చింది. జాతీయ యువజనోత్సవం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని గీతంలో జాతీయ యువజనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గీతం వెంచర్ డెవలప్మెంట్ సెంటర్, ఈ - క్లబ్, ఇన్స్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సంయుక్తంగా నిర్వహించిన ఈ ఉత్సవాలలో 'జాగృతి' పేరిట ప్రతియేటా నిర్వహించే కార్యక్రమంలో పాల్గొన్న వాసుదేవ్ వంగర తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. వచ్చే ఏడాది జనవరి 12వ తేదీ నాటికి ఎలా పరిణతి చెందాలనే ఇతివృత్తంతో విద్యార్థులంతా తమకు తాము స్వీయ లేఖలు రాసుకున్నారు. వాటిని తమవద్దే సురక్షితంగా ఉంచుకుని, వచ్చే ఏడాది తెరచి చూస్తారు. అప్పటివరకు తాము సంకల్పించిన ఎన్ని కార్యక్రమాలను పూర్తిచేసిందీ సమీక్షించుకోవాలనే ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం. చివరగా పలు ఆసక్తికరమైన పోటీలను నిర్వహించడంతో పాటు వివేకానందుడిపై తీసిన డాక్యుమెంటరీని ప్రదర్శించారు.



దళితకాలనీ రోడ్డు బాగుచేయండి

నవతెలంగాణ-కంగ్టి

మండలకేంద్రమైన కంగ్టి సుభాస్ చంద్రభోస్, చౌరస్తా దళితకాలనీ గుండా పిట్లం వెళ్లే ప్రధాన రహధారి గతకొన్ని ఏండ్లుగా కంకరతేలి ప్రమాదకరంగా మారిందని.. వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కేవీపీఎస్ మండలాధ్యక్షులు రాహుల్, ప్రధాన కార్యదర్శి దాస్‌లు అన్నారు. ఈ మేరకు వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని నారాయణఖేడ్, జహీరాబాద్ రూట్‌లో గల రహదారులను సీసీరోడ్లుగా చేస్తానని మంత్రి హామీ ఇచ్చి.. కనీసం పట్టించుకోవడం లేదన్నారు. కర్నాటక, తెలంగాణ సరిహద్దు ప్రధాన రహదారి కావడంతో నిత్యం ఇసుక లారీలు, బస్సులు, ఇతర వాహనాలతో ఈ ప్రాంతం రద్దీగా ఉంటుందన్నారు. వర్షాకాలంలో ఈ ప్రాంతమంతా బురుదమయంగామారి, మురుగు కుంటలుగా ఏర్పడుతాయన్నారు. దీంతో ఎస్సీ కాలని ప్రజలు తీవ్రఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు అధికారులకు రాతపూర్వకంగా విజ్ఞప్తి చేసినా.. పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా బైపాస్ రోడ్డు గుండా వాహనాలు వెళ్లకుండా దారి మళ్లించి ఈ రోడ్డును పూర్తి చేయాలని డమాండ్ చేశారు. లేనిపక్షంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.



రామకోటి రామరాజుకు సన్మానం

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజుకు ఇటీవల రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ వచ్చిన సందర్భంగా గురువారం గజ్వేల్ కిరాణా వర్తక సంఘం కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాచారం దేవస్థానం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు సిద్ధి బిక్షపతి, కొండపోచమ్మ దేవస్థాన ధర్మకర్త గోలి సంతోష్, తోట బిక్షపతి, శివ కుమార్, అమర నాగేందర్, జగ్గయ్య గారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



రెండో విడుత గొర్రెలు పంపిణీ చేయాలి

నవతెలంగాణ - చిన్నకోడూరు

యాదవులకు 2వ విడత గొర్రెలు పంపిణీ చేయాలని యాదవ సంఘం కమ్యూనిటీ సిద్దిపేట ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మీసం మహేందర్ డిమాండ్ చేశారు. గొర్రెలు మేపుకోవడానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘము నాయకులు పర్శరాములు యాదవ్, జయంత్ యాదవ్, అజయ్ యాదవ్, మల్లేష్ యాదవ్, బత్తిని గణేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు











నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తూప్రాన్ గీతా హైస్కూల్లో ముందస్తు సంక్రాతి సబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే రంగు రంగులతో అందమైన రంగవల్లులతో పాఠశాల ప్రాంగణాన్ని అందంగా తీర్చిదిద్దడంతో పాటు పల్లె వాతావరణం ప్రతిభింబించేలా వేదికను అలంకరించారు. అచ్చ తెలుగు సాంప్రదాయ దుస్తులను ధరించిన చిన్నారులు పలు సంక్రాంతి పాటలపై నృత్యాలు చేసి అలరించారు. హరిదాసులు, బుడబుక్కల వారు, గంగిరెద్దుల వేషాధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి. రామాంజనేయులు మాట్లాడుతూ అహ్లాదకరమైన వాతావరణంలో వచ్చే సంక్రాంతి పండగ ప్రతి ఒక్కరి జీవితంలో కాంతులు నింపాలని, విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్య వంతులై చదువులో వృద్ధిని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్‌పర్సన్ పి.ఉష, డైరెక్టర్, మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్, డైరెక్టర్ కొడిప్యాక నారాయణగుప్త, ప్రిన్సిపల్ వెంకట కృష్ణారావ్, ఇంచార్జ్ ప్రిన్సిపల్ ప్రేంరాజ్, ఉపాద్యాయులు పాల్గొని విద్యార్థులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందగోకులం గ్రామంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు దీప ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందూ సాంప్రదాయంలో సంక్రాంతి పండుగకు మంచి ప్రాముఖ్యత ఉందని సంక్రాంతి పండగ భోగి, సంక్రాంతి ,కనుమగలు చాలా ప్రాధాన్యతను కలిగి ఉంటాయన్నారు. సంక్రాంతి పండుగ రోజు పిండి పదార్థాలు చేసుకుంటారని అలాగే ఇష్టదైవాలకు ప్రత్యేక పూజలు చేస్తారని, నేటి కాలంలో పిల్లలకు పండగల గురించి పూర్తిగా అవగాహన లేకుండా పోయిందన్నారు. వారికి అవగాహన కల్పించడానికి ప్రతి పండుగను ప్రతి సంవత్సరం వారి పాఠశాలలో నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, దేవరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట

విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలు వేశారు. అనంతరం ముందస్తు సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలు పాఠశాల సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై, ముగ్గుల పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు, చదువుల్లో, క్రీడల్లో, రాణించాలని, నేటి విద్యార్థుల రేపటి పౌరులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ మ్యాకల పరమేష్, రెడ్డిపల్లి స్కూల్ చైర్మన్ శంబుని బాల్ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వల్లభాపూర్ ప్రాథమిక పాఠశాలలో..

చేగుంట మండలం వల్లభాపూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులు విద్యార్థులచే ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలను నిర్వహించారు. ముందస్తు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగవల్లికలు, భోగి మంటలు, పాలు పొంగించడం, హరిదాసు వేషధారణలతో, సంక్రాంతి సాంప్రదాయ దుస్తులు ధరించి సంక్రాంతి నృత్యాలు చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెతుకు పరమేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు సమత, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రిలియంట్ ప్రైవేట్ పాఠశాలలో..

చేగుంట పట్టణ బ్రిలియంట్ ప్రైవేట్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు గురువారం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కృష్ణ కుమార్ ముగ్గుల పోటీలు, గాలిపటాలు ఎగురవేయడం, కార్యక్రమాలు నిర్వహించి, సంబరాలు చేసుకున్నారు. ముగ్గుల పోటీల్లో గెలిచిన ఫోర్త్ క్లాస్, ఫస్ట్ క్లాస్ అమ్మాయిలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హరీఫ్, సురేష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రక్తదానం ఎందరికో ప్రాణదానం

సీఐ షేక్ లాల్ మదర్



నవతెలంగాణ-నర్సాపూర్

రక్తదానం మరెందరికో ప్రాణదానం అని నర్సాపూర్ సీఐ షేక్ లాల్ మదర్ అన్నారు, గురువారం యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముందుగా ఈ రక్తదాన శిబిరాన్ని సీఐ షేక్ లాల్ మదర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో రక్తం కోసం చూసేవారికి మేలు చేసిన వారవుతారన్నారు, ఇటువంటి సేవా కార్యక్రమాలు చేసేందుకు యువత ముందుకు రావాలన్నారు. అనంతరం యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గంగరాజు, పోలీస్ సిబ్బంది యువకులు ఉన్నారు,

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



నవతెలంగాణ-రేగోడు

వివేకానందుని జన్మదినం సందర్భంగా మండలంలోని ప్యారారం గ్రామంలో యువ చైతన్య, వీరభద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెన్నులు, నోటుబుక్సులు, కాంపక్స్ బాక్స్, ప్యాడ్సలను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూలమ్మ, విద్యా కమిటీ చైర్మన్ భూమయ్య, యూత్ బాధ్యులు సంతోష్, యాదగిరి, రఘునాథ్, నర్సింగ్ రావు, ఉపాధ్యాయులు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

పత్తి క్వింటాలుకు రూ.12 వేల మద్దతు ధర ఇవ్వాలి

సీఐటీయూ మండల కన్వీనర్ రామస్వామి

నవతెలంగాణ-రాయపోల్



క్వింటాలు పత్తికి కనీస ధర రూ.12 వేలుగా నిర్ణయించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని సీఐటీయూ రాయపోల్ మండల కన్వీనర్ రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరుగాలం పండించిన పత్తి పంట సరైన ధర లేక సంచులలో ములుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దళారులు మోసం చేస్తూ తక్కువ ధరకు తీసుకుంటున్నారన్నారు. గతంలో వర్షాలు పడడం వల్ల పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నదని రైతులంతా ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. కావున ప్రభుత్వం పత్తి ధరను రూ.12 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా వెంట వెంటనే విక్రయాలు జరపాలన్నారు. రైతులందరూ కూడా దళారుల చేతుల్లో మోసపోకుండా ఉండాలని గుర్తు చేశారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిగా చెప్యాల సంతోష్

నవతెలంగాణ-సిద్దిపేట



భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా సహాయ కార్యదర్శిగా చెప్యాల సంతోష్‌ను జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటం చేసే సంఘం ఎస్ఎఫ్ఐ సంఘం అని అన్నారు. నేడు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపైన పోరాడుతానన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకెళ్తానన్నారు. భవిష్యత్తులో విద్యారంగ సమస్యల పైన అలుపెరుగని పోరాటాలు చేసా_నన్నారు. తనపై నమ్మకంతో జిల్లా సహాయ కార్య దర్శిగా ఎన్ను కున్నం దుకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

కొండపాక అంబులెన్స్ సేవలు భేష్



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండల 108 అంబులెన్స్ సిబ్బంది సేవలను సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ సలీం అభినందించారు. గురువారం కొండపాక 108 అంబులెన్స్ వాహనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అత్యవసర సమయంలో బాధితులకు అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. వాహనంలో ఉండే మందులు ఏ విధంగా వాడుతున్నారన్న విషయాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయం సిబ్బంది బాధితులకు తగిన సేవలు అందించాలని సూచించారు. కొండపాక అంబులెన్స్ సిబ్బంది సేవలు జిల్లాలో మొదటి స్థానంలో ఉన్నాయని ఈ సందర్భంగా తెలిపారు. మెడికల్ టెక్నికల్ మహేందర్, పైలట్ రమేష్‌లు ఉన్నారు.

పొట్లపల్లిలో ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను గ్రామస్తులు పట్టుకున్నారు. ఇసుక ట్రాక్టర్‌ను హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌కు పోలీస్ సిబ్బంది తీసుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. పొట్లపల్లి వాగులోని ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని, అక్రమంగా ఇసుక రవాణా జరగకుండా రెవెన్యూ అధికారులు, పోలీసులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మర్కుక్ వైద్యాధికారిగా శశిశ్రీ



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ వైద్యాధికారిగా శశిశ్రీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ సీకేఎం ఆసుపత్రి లో విధులు నిర్వహించిన ఆమె బదిలీపై ఇక్కడికి వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మర్కుక్ మండల ప్రజలకు ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మృతుని కుటుంబానికి అర్థికసాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన చిక్కడపల్లి రమేష్ గురువారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మర్కుక్ మండల బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్, బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.4 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజు, మేకల డేవిడ్ తదితరులున్నారు.

జాతీయస్థాయి టెన్నీకాయిట్ క్రీడాకారుడికి అభినందనలు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గెల్లు పవన్ ఈ నెల 22 నుంచి 26వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లిలో జరిగే జాతీయస్థాయి సబ్ జూనియర్ టెన్నీకాయిట్ పోటీలలో పాల్గొనడానికి వెళుతున్న సందర్భంగా ఉపాధ్యాయులు అభినందించారు. పవన్‌ను ఎంఈఓ దేశి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సందిరి యాదగిరి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గోవర్ధన్, గణపతి, కనకయ్య, సత్యనారాయణ, శివయ్య, లలిత, నరేందర్, రాజయ్య, మన్మోహన్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, జనార్దన్ రెడ్డి సన్మానించారు. చక్కటి శిక్షణనిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు క్యాతం రాజ్ కుమార్‌ను, విద్యార్థి పవన్‌ను సర్పంచ్ అజీజ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ బాబు తదితరులు అభినందించారు.

సహకార సంఘం బలోపేతమే లక్ష్యం



నవతెలంగాణ-తొగుట

సహకార సంఘం బలోపేతమే లక్ష్యంగా సభ్యులందరం కృషి చేయాలని సొసైటీ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి అన్నారు. గురువారం సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక రుణాలు రూ.15,15,191, స్వల్పకలిక రుణాలు అందించామన్నారు. 8,91,106 మంది రైతుల నుంచి లోన్ రికవరీ చేసినట్టు తెలిపారు. నూతనంగా 42 మంది రైతులకు రూ.29,67,000 రుణాలు అందించినట్లు పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ లో 11,097 మంది రైతుల నుంచి 44,6976 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. రూ.9,20,77,056 రైతులకు చెల్లించామన్నారు. ప్రస్తుత యాసంగి పంటలకు ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, సీఈవో గంగారెడ్డి,డైరెక్టర్లు అల్వాల కష్ణ గౌడ్, చెప్యాల నారాయణరెడ్డి, పి.ఎల్లయ్య, జీడిపల్లి అంజయ్య,శ్రీనివాస్ రెడ్డి,ఎన్నం మైపాల్ రెడ్డి,శ్రీధర్, లింగాల నర్సవ,ఇస్తారి తదితరులు పాల్గొన్నారు..

ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడికి సన్మానం



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ యాడవరం భాస్కర్‌గౌడ్ ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికవ్వడం హర్షణీయమని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర యువజన సెక్రెటరీ జనరల్ దొంతగౌని కరుణాకర్ గౌడ్ అన్నారు. మోకు దెబ్బ తరపున యాడవరం భాస్కర్ గౌడ్ ను గురువారం దుబ్బాకలో శాలువా కప్పి సన్మానించారు.

ఉత్తమ ఎగ్జిబిట్‌గా ఎంపిక



నవ తెలంగాణ-కొండపాక

నిర్మల్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్, మ్యాథ్స్ ఫెయిర్‌లో కొండపాక మండలం సిరిసినగండ్ల ఉన్నత పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయురాలు రూపారాణి ప్రదర్శించిన ఎగ్జిబిట్ తిరుచ్చి(కేరళ)లో దక్షిణ భారత దేశ సైన్స్, మ్యాథ్స్ ఫెయిర్‌కు ఉత్తమ ఎగ్జిబిట్‌గా ఎంపికైంది. నిర్మల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా ఉపాధ్యాయుల కేటగిరిలో ఉత్తమ ఎగ్జిబిట్ అవార్డు అందుకున్నారు. ఉపాధ్యాయురాలు రూపరాణిని ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

నేడు దౌల్తాబాద్‌లో ఎమ్మెల్యే పర్యటన



నవ తెలంగాణ-దౌల్తాబాద్

కొనాయిపల్లి, దీపాయంపల్లి, గొడుగుపల్లి, లింగాయిపల్లి తండా, అప్పాయిపల్లి, సురంపల్లి, లింగరాజుపల్లి, ముత్యంపేట గ్రామాలలో ఐమాక్స్ లైట్లను శుక్రవారం దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు ప్రారంభిస్తారని బీజేపీ మండల అధ్యక్షుడు పోతరాజు కిషన్ తెలిపారు. నాయకులు కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉపాధ్యక్షుడు గడ్డమీద స్వామి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



నవ తెలంగాణ-మద్దూరు

విద్యార్థులు క్రీడల్లో రాణించాలని జెడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి అన్నారు. దూల్మిట్ట మండల కేంద్రంలో మూడు రోజులపాటు నిర్వహించే కబడ్డీ, వాలీబాల్ క్రీడలను నమస్తే తెలంగాణ చీఫ్ ఎడిటర్ తిగుళ్ల కృష్ణమూర్తితో కలిసి జెడ్పీటీసీ గురువారం ప్రారంభించారు. సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జెడ్పీటీసీ మాట్లాడుతూ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాగిల్ల తిరుపతిరెడ్డి, డైరెక్టర్ టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నారోజు శ్రీనివాసచారి, మాజీ జెడ్పీటీసీ నాచగోని పద్మ వెంకట్‌గౌడ్, ఎంఈఓ మొగుళ్ల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు













నవతెలంగాణ-కొండపాక

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. కొండపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల దమ్మక్కపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో దమ్మక్కపల్లి సర్పంచ్ మల్లేశం ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట : సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీవాణి టెక్నో స్కూల్‌లో విద్యార్థులకు హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, ముంగిళ్ల గొబ్బెమ్మలు, హరి విల్లుల రంగవల్లి, నింగికెగిరె గాలిపటాలు, చిత్రలేఖనం, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ సీహెచ్ సత్యం మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పూట ఇంటింటా కాంతులు విరబూయాలన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

నవ తెలంగాణ-రాయపోల్: తెలుగు సాంస్కృతిక సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాయపోల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అబ్దుల్ అన్నారు. గురువారం రాయపోల్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ, భాస్కర్, సురేష్, విజయ, ఎస్ఎంసీ చైర్మన్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మిరుదొడ్డి : విద్యార్థులకు మన సంస్కతి, సంప్రదాయాలను తెలియజేసేందుకే సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భారతి తెలిపారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులకు మన సంస్కృతి, మనబడి కార్యక్రమం నిర్వహించారు. వివిధ రకాల వంటకాలను విద్యార్థులు పాఠశాలకు తీసుకువచ్చి ఫుడ్ ఫెస్టివల్లో ప్రదర్శించారు. ఎంపీపీ సాయిలు, జెడ్పీటీసీ లక్ష్మి, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటయ్య వంటకాల రుచి చూశారు. భోగిమంటలను ఏర్పాటు చేశారు. ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్రజా ప్రతినిధులు సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు, ఏ ఏం సి చైర్మన్ సత్యనారాయణ, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, సర్పంచ్ శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యుడు హైమద్ పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించామని లిటిల్ బర్డ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ అన్నారు. గురువారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో లిటిల్ బడ్స్ స్కూల్‌లో సంక్రాంతి పండగను పురస్కరించుకొని చిన్నరులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడలకు ఆదర్శ విద్యార్థుల ఎంపిక



నవ తెలంగాణ-దౌల్తాబాద్

ఇటీవల మెదక్ జిల్లా చేగుంట పట్టణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సీనియర్ ఫ్లోర్ బాల్ క్రీడలో సిద్దిపేట జిల్లా తరపున పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి ఫ్లోర్ బాల్ జట్టుకు దౌల్తాబాద్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు జి.సాయికిరణ్, జె.రోహిత్, ఎన్.నరేందర్, జె.బాలరాజ్, జె.అనిల్, జి.రాకేష్, కె.అంజి, ఎం.వేదాంత్ కుమార్, జె.యోగేందర్, జి.కౌశిక్ ఎంపికయ్యారని తెలంగాణ ఆదర్శ జూనియర్ కళాశాల పాఠశాల ప్రిన్సిపల్ నర్సింగారావు యజ్ఞశ్రీ తెలిపారు. వీరంతా ఈ నెల 15, 16, 17వ తేదీలలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో గ్వాలియర్ ఐటీఎం యూనివర్సిటీలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. వీరికి సర్పంచ్ ముత్యం గారి యాదగిరి, ఎంపీటీసీ ఆది వనిత వేణుగోపాల్, ఎస్ఎంసీ చైర్మన్ రెడ్డి శ్రీనివాస్ చేతుల మీదుగా క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా పీడీ సురేష్‌ను అభినందించారు. ఉపాధ్యాయులు రాజేందర్, అల్తాఫ్ హుస్సేన్ పాల్గొన్నారు.

సిద్దిపేటలో రక్తదాన శిబిరం



నవ తెలంగాణ-సిద్దిపేట

అలయన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక సరస్వతీ శిశు మందిర్‌లో పూర్వ విద్యార్థులు రక్తదాన శిబిరం నిర్వహించినట్లు అలయన్స్ తెలంగాణ కోఆర్డినేటర్ ఆత్మ రాములు తెలిపారు. ఆయన మాట్లాడుతూ నల్లవెల్లి లక్ష్మణ్ రావు సోషల్ సర్వీస్ చారిటబుల్ ట్రస్ట్ కు సుమారు 25 యూనిట్ల రక్తం ఇవ్వడం జరిగినదనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సరస్వతీ శిశు మందిర్ ప్రధాన ఉపాధ్యాయులు నరేష్ కుమార్ ఆచార్య, పెద్ది వైకుంఠం, గవర్నర్ రాజమల్లెయ్య గౌడ్, వైస్ గవర్నర్ సోమ వనజ, సరస్వతి శిశు మందిర్ కమిటీ సభ్యులు ఈశ్వరయ్య, కొమరవెల్లి శేఖర్, పాఠశాల పూర్వ విద్యార్థులు, అలయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ పట్టాల పంపిణీ



నవతెలంగాణ-కొండపాక

సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమ పాలనలో నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందాయని, అందులో భాగంగానే పేదల సొంతింటి కల నిజం చేస్తూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రభుత్వమే నిర్మించి ఇవ్వడం దేశ చరిత్రలోనే గర్వించదగ్గదని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూంరెడ్డి అన్నారు. గురువారం కొండపాక మండలం మర్పడగ మధిర గ్రామమైన నాగిరెడ్డి పల్లెలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామంలో అర్హులైన మరో 40 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. నాగిరెడ్డిపల్లి గ్రామంలో నిరుపేదల ఇంటి అవసరాల కోసం రెండు ఎకరాల భూమిని విరాళంగా ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో మర్పడగ సర్పంచ్ ఏమల్లా రజితారాజిరెడ్డి, ఎంపిటిసి పత్తి ఆంజనేయులు, ఉప సర్పంచ్ యాదగిరి, ఖమ్మం పల్లి ఎంపీటీసీ యాదగిరి, మర్పడగ మాజీ సర్పంచ్ మల్లికార్జున్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు దామ శంకరయ్య, సంతోష్, దయాకర్ రెడ్డి, మంద శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కార్యదర్శి రమాదేవి, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ-సిద్దిపేట

మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా సిద్దిపేట మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్ ట్రోఫీ మూడవ సీజన్ నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి కావచ్చాయని టోర్నీ నిర్వాహకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, కలకుంట్ల మల్లికార్జున్ తెలిపారు. మినీ స్టేడియంలో ప్రారంభం కానున్న సీఎం కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ గోడపత్రికను, అప్లికేషన్ ఫామ్‌ను టీఆర్ఎస్ నాయకులు గురువారం ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన అంతర్జాతీయ ప్రమాణాలతో ఓ క్రికెట్ టోర్నమెంటు నిర్వహించగలుగుతున్నా మంటే... స్టేడియంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించిన మంత్రి హరీష్ రావు ముఖ్య కారణమన్నారు. ఈ సీజన్ కు ప్రత్యేకత ఉందనీ, అంతర్జాతీయ క్రికెట్ దిగ్గజాలు , సినీ ప్రముఖులు ఈ టోర్నీలో పాల్గొంటారన్నారు. కెసిఆర్ ట్రోఫీ మూడవ సీజన్ కు జనవరి 13 నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. టోర్నీ నిర్వహణకు గ్రౌండ్‌లో ఇంకా కొన్ని సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని, పనులు పూర్తికాగానే టోర్నమెంట్ ప్రారంభిస్తామని తెలిపారు. టోర్నీలో ఒక్కొక్క గ్రామం నుంచి కానీ, వార్డు నుంచి కానీ ఒకే జట్టు కు అవకాశం కల్పిస్తున్నామన్నారు. టోర్నమెంట్లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కు సంబంధించిన రిఫరీలు ఎంపైర్లుగా వ్యవహరిస్తారని, పూర్తి అంతర్జాతీయ నిబంధనలతో టోర్నీ కొనసాగుతుందన్నారు. అలాగే టోర్నీ విన్నర్ కు రూ 2 లక్షలు, రెండవ బహుమతిగా లక్ష రూపాయల నగదు తో పాటు, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ రూ 50 వేల నగదు బహుమతి ఉంటుందన్నారు. ప్రతి మ్యాచ్ లో ఉత్తమ ప్రథమ కనపరిచిన వారికి ఫ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ వెయ్యి రూపాయల నగదు, అలాగే సిక్స్ కొట్టిన వారందరికీ ప్రతి సిక్స్ కు రూ 500 నగదు బహుమతి ఉంటుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగరాజు రెడ్డి, ప్రవీణ్ కుమార్, సాయికుమార్ గౌడ్, నాయకులు బుచ్చిరెడ్డి, ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు.

గ్రామంలో అభివృద్ధి పనులు బాగున్నాయి.

జడ్పీ సీఈఓ సి.రమేష్



నవతెలంగాణ-తొగుట

గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చాలా బాగున్నాయని జడ్పీ సీఈఓ రమేష్ అన్నారు. గురువారం పల్లెప్రగతిలో భాగంగా మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో పల్లె ప్రకృతి వనం, గ్రామ నర్సరీ, డంపింగ్ షెడ్‌లో తయారు చేసిన కంపోస్టు ఎరువు, క్రీడా ప్రాంగణం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం భాగంగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, గ్రామ పంచాయతీలో ఉన్న రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగంగా సర్పంచ్ లీలాదేవి వెంకటేశం, ఉప సర్పంచ్ గణేష్, వార్డు సభ్యులు అందరి ఆధ్వర్యంలో గ్రామంలోని అభివృద్ధి పనులు చాలా బాగా నిర్వహించారన్నారు. పల్లె ప్రకృతి వనంలో అన్ని రకాల మొక్కలు పెట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. నర్సరీలో అన్ని రకాల మొక్కలను పెంచడం చాలా అద్భుతంగా ఉందన్నారు. డంపింగ్ షెడ్లో కంపోస్టు ఎరువులను తయారు చేస్తున్న పద్ధతి బాగుందన్నారు. మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతా నరేందర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్, సర్పంచ్ పాతుకుల లీలాదేవి వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి నర్సింగరావు, అంగన్వాడి టీచర్లు వీణ, స్వప్న, జ్యోతి, ఆశా కార్యకర్తలు భాగ్యలక్ష్మి, వినోద, యాదమ్మ తది తరులు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు





నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి శివారులో రాజీవ్ రహదారిపై మూలమలుపు వద్ద మోటార్ సైకిల్ అదుపుతప్పి ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన గురువారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్‌కు చెందిన అమీన్ (20), మాధవి (18) ఇద్దరు స్నేహితులు మోటార్ సైకిల్‌పై కొండపాకకు వస్తుండగా తిమ్మారెడ్డిపల్లి శివారులో అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొట్టింది. దాంతో వారి కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది మహేందర్, రమేష్ చేరుకొని ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నాంచార్ పల్లి పాఠశాలలో సంక్రాంతి సందడి



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్ : సిద్దిపేట అర్బన్ మండలం నాంచార్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పండగ వాతావరణం ఉట్టిపడేలా పాఠశాలను అందంగా ముస్తాబు చేశారు. ఈ సంబరాలలో భాగంగా మహిళలకు, విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులతో వచ్చిన విద్యార్థులతో పండగ సందడి ఏర్పడింది. ఈ సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం సంక్రాంతి పండుగ విశిష్టతను, సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు వివరించారు. సాంప్రదాయ దుస్తులలో ప్రత్యేకంగా హాజరైన విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ రంగవల్లి పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొన్ని కల్పన నర్సింలు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయులు రవి, మల్లికార్జున్ రెడ్డి, స్రవంతి, దేవరాజ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విధులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-టేక్మాల్ : ఉపాధ్యాయులు విధులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకొని శాఖాపరమైన చర్యలు తప్పవని మండల విద్యాధికారి నీలకంఠం అన్నారు. గురువారం బొడ్మెట్పల్లి, టేక్మాల్ తండా, బర్దిపూర్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. అనంతరం ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు అందరూ సక్రమంగా పాఠశాలకు హాజరయ్యేలా చూసుకోవాలన్నారు. మన ఊరు మనబడి, పనులను పరిశీలించారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని హెచ్చరించారు. శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటింటా గ్రంథాలయం ఏర్పాటు చేసుకోవాలి

జెడ్పీ చైర్ పర్సన్ , ఎమ్మెల్సీలు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

స్వామి వివేకానంద జన్మదిన సందర్భంగా సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్ ప్రజ్ఞాపూర్‌లో ఇంటింటి గ్రంథాలయం, సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి రోజా శర్మ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదవడం అలవర్చుకోవాలని పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధను కనబరచలన్నారు. పిల్లలు చదివే విధంగా ప్రోత్సహించాలని ప్రతి ఇంటిలో చిన్న గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసుకొని చదవడం అలవరుచుకోవాలని తెలిపారు. జీవితంలో దేవాలయం లాంటి గ్రంథాలయాన్ని ప్రతి ఇంటిలో ఏర్పరచుకొని చదువుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంచడానికి ప్రయత్నించాలన్నారు. ప్రతి విద్యార్థి పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధను కనబరిచి విద్యార్థుల నడవడికను గమనించాలని తెలిపారు. గ్రంథాలయాలలో యువతకు ఉద్యోగాలకు ఎంపిక కావడానికి కావలసిన పుస్తకాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవడం ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి ఇలాంటి కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతంలో ఉన్న పాఠశాలలో నిర్వహించడం సంతోషంగా ఉందని



అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదా శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, జెడ్పిటిసి పంగ మల్లేశం, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జక్కియోద్దీన్, కౌన్సిలర్లు మార్కంటి వరలక్ష్మి కనకయ్య, పంబాల అర్చన శివకుమార్, పాఠశాల డైరెక్టర్ థామస్ రెడ్డి, ప్రిన్సిపల్స్ రాయప్ప, విజయపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం

క్రికెట్ ట్రోఫి విన్నర్ గా రామాయంపేట పోలీస్ సర్కిల్ టీం

నవతెలంగాణ-రామాయంపేట

జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని రామాయంపేట సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఫుట్బాల్ క్రీడా పోటీల్లో విజేతలకు గురువారం బహుమతులు ప్రధానోత్సవం నిర్వహించారు. రామాయంపేట ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. క్రికెట్ ట్రోఫి విజేతగా రామాయంపేట



పోలీస్ సర్కిల్ టీం తరపున సిఐ చంద్రశేఖర్ రెడ్డి టీం, రన్నర్ గా నిజాంపేట క్రికెట్ టీం తరపున దేవరాజు యాదవ్ టీంలు బహుమతులు అందుకున్నారు. బ్యాడ్మింటన్ డబుల్స్ పోటీల్లో విజేతలుగా పోలీస్ కానిస్టేబుల్ యాదగిరి, ఉపాధ్యాయుడు మన్నె గోపాల్ రన్నర్లుగా రామాయంపేట సిఐ చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయుడు శ్రీనివాసులు నిలిచారు. బ్యాడ్మింటన్



బాలికల డబుల్స్ పోటీల్లో కళ్యాణి టీ విజేతగా నిలువగా, రన్నర్‌గా నవ్య టీం నిలిచింది. వాలీబాల్ పోటీల్లో వడియారం టీం విజేతగా నిలవగా, రామయంపేట పోలీస్ సర్కిల్ టీం రన్నర్ బహుమతి గెలుపొందింది. ఫుట్బాల్ పోటీల్లో యువ జ్యోతి టీం విజేతగా నిలువగా, బీసీ హాస్టల్ రామాయంపేట టీం రన్నర్‌గా నిలిచింది. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎస్పీ రోహిణి ప్రియదర్శినిలు ట్రోఫీలతోపాటు మెడల్స్ అందజేశారు. గెలుపొందిన వారికి వారు శుభాకాంక్షలు తెలిపారు.

కంటి వెలుగు కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోనే వివిధ వార్డులలో ఏర్పాటు చేయనున్న కంటి వెలుగు కేంద్రాలను పరిశీలించినట్లు మున్సిపల్ షనర్ రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నుంచి ప్రారంభమగు కంటి వెలుగు పథకం రెండవ విడతలో రోజుకు 400 మందికి కంటి పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. కౌన్సిలర్‌లు, ప్రజాప్రతినిధులు అందరి సహకారంతో కంటి వెలుగు పథకాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి విజయవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. కంటి వెలుగు పథకం విజయవంతం చేయుటకు మెప్మా సిబ్బంది, ఆర్‌పీలు టోకెన్‌లు పంపిణి చేయాలని, మొదట 5 వార్డులలో 18 జనవరిన ప్రారంభం అవుతున్నందున టోకెన్‌లపై తేదీ, సమయం, క్యాంప్ లొకేషన్‌తో ముద్రించిన టోకెన్‌లు పంపిణీ చేసి వారు క్యాంపు వద్దకు వచ్చే బాధ్యత మెప్మా సిబ్బంది తీసుకోవాలన్నారు. క్యాంపుల వద్ద తప్పనిసరిగా టేబుల్స్, కుర్చీలు, త్రాగు నీటి సదుపాయం, కంటి వెలుగు పథకం పూర్తి అయ్యేవరకు టాయిలెట్లను శుభ్రంగా ఉంచడం, విద్యుత్ సదుపాయాలు ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వార్డులో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఏఈ మహేష్‌ని ఆదేశించారు. పట్టణ సుందరీకరణలో భాగంగా పట్టణంలో డివైడర్‌లకు,



పలు ప్రాంతాల్లో గోడలకు వేస్తున్న పెయింటింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, బుచ్చిరెడ్డి శ్రీదేవి, బందారం రాజు, నాగరాజు, అధికారులు శ్రీనివాస్ రెడ్డి, మహేష్, రంజిత్, అన్వేష్ రెడ్డి, యాదగిరి, సతీష్, వనిత, మాధవి, సాయి కృష్ణ, మెడికల్ ఆఫీసర్ పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మిరుదొడ్డి

గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్యం అందించడానికి ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎంపీపీ గజ్జల సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణలు, టీఆర్ఎస్ జిల్లా నాయకులు లింగంలు అన్నారు. గురువారం మిరుదొడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజల కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్వహించిన కంటి వెలుగులో ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. దృష్టిలోపం లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనుకూలంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించి, అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో, వివిధ గ్రామాల సర్పంచులు సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బాలరాజు, ఎంపీపీ పోలీస్ రాజులు



వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మల్లేశం గౌడ్, శ్రీనివాస్ బాల నరసింహులు, భారతీ భూపతి గౌడ్, రాములు, శంకర్, కిష్టయ్యతో , పాటు ఎంపీటీసీలు నర్సింలు, ఎంపీటీసీలు పలువురు పాల్గొన్నారు.

బహిలంపూర్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం

నవతెలంగాణ-ములుగు

ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతులు ఉపయోగించుకోవాలని గజ్వేల్ ఏడి అన్నారు. గురువారం మండల పరిధిలోని బహిలంపూర్ గ్రామంలో డాక్టర్ పల్లవి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. నాలుగు పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు,18 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు,36-పశువులకు సాధారణ చికిత్సలు, 28 దూడలకు నట్టల నివారణ మందులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ ఏడీ మాట్లాడుతూ ఉచిత పశువైద్య శిబిరాలను పాడి రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఉమ్మడి మెదక్ జిల్లాడి ఎల్‌డీఏ ఈవో డాక్టర్ రాంజీ మాట్లాడుతూ గోపాలమిత్ర సేవలను



రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొక్కొండ జేవివో బాబా కాజుద్దీన్ గారు, గోపాలమిత్ర సూపర్వైజర్ భాస్కర్ గౌడ్, గోపాల మిత్రులు శ్రీరాములు, సింగం రాజు, సురేష్, ప్రేమ్ కుమార్, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

నిజాంపేట మండలం చల్మేడ స్కూల్ విద్యార్థులు

